
ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 30.0
కనిష్ఠం 23.4

ANDHRAJYOTHY



నల్లగొండ

5

సోమవారం 29 సెప్టెంబరు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	585.80 (299.7430)	5,88,824	5,88,824
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	641.60 (3.59)	20,936.38	11,231.31
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	169.749 (37.9987)	6,52,529	6,08,816

చికెన్ ధరలు | లైవ్ : రూ.130 | డ్రెస్ : రూ.190 | స్కిన్‌లెస్ : రూ.210



సర్పంచ్ రిజర్వేషన్లలో చిత్ర విచిత్రాలు

గ్రామపంచాయతీ సర్పంచ్ పదవుల రిజర్వేషన్లలో పలు విచిత్రాలు నెలకొన్నాయి. 2018 రిజర్వేషన్లను పరిగణనలోకి తీసుకొని రొటేషన్ పద్ధతి అవలంభించడంతో పాటు, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు 2011 జనాభా లెక్కలు, బీసీ రిజర్వేషన్లకు 2024 తెలంగాణ సామాజిక ఆర్థిక సర్వేను (కులగణన) ప్రామాణికంగా తీసుకున్నారు. దీంతో పలు పంచాయతీల్లో సర్పంచ్ పదవులకు ప్రకటించిన రిజర్వేషన్లకు ఆ వర్గానికి చెందిన ఓటర్లే లేని పరిస్థితి ఉంది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)



ఒక్క ఓటు లేకున్నా రిజర్వేషన్

దామరచర్ల మండలంలోని 11 గ్రామపంచాయతీలు బీసీలకు రిజర్వ్ కాగా, వాటిల్లో ఏడింటిలో ఒక్క బీసీ ఓటరూ లేకపోవడంతో ఇక్కడ సర్పంచ్ ఎన్నిక జరిగే పరిస్థితి లేకుండా పోయింది. ఇవన్నీ తండాలే. తూర్పుతండా, జైత్రాంతండా, నూనావత్‌తండా, బాండావత్‌తండా, గోన్యతండా, మాన్‌తండా, బాలాజీనగర్ గ్రామపంచాయతీలు బీసీలకు రిజర్వ్ కాగా, ఇక్కడ ఆ సామాజిక వర్గానికి చెందిన వారు లేరు. అదేవిధంగా అడవిదేవులపల్లి మండలంలోనూ బీసీకి కేటాయించిన చంప్లతండా పంచాయతీలో ఒక్క బీసీ ఓటరు కూడా లేరు.

- రొటేషన్ పాటించడంతో జనాభాలేని వారికీ రిజర్వేషన్ల కేటాయింపులు
- ఒకే ఓటున్న వారికీ దక్కిన అవకాశం
- ఒకటి, రెండు కుటుంబాలున్న వారికీ వరించనున్న కిరీటం

జిల్లాలోని కొన్ని పంచాయతీల్లో రిజర్వేషన్‌కు సంబంధించి ఒక్క కుటుంబమే ఉండగా, ఆ కుటుంబంలోని వారికి సర్పంచ్ పదవి ఏకగ్రీవమయ్యే అవకాశం ఉంది. మరికొన్ని పంచాయతీల్లో పరిమితంగా రెండు, మూడు కుటుంబాలు మాత్రమే ఆ రిజర్వేషన్ వర్తించే వారు ఉండగా, వారికి అంతగా పోటీ అవసరం లేకుండా సర్పంచ్ పదవి పొందే అవకాశం కనిపిస్తోంది. గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చిన క్రమంలో వందశాతం ఎస్టీ జనాభా ఉన్న పంచాయతీలను ఎస్టీలకే కేటాయించగా, ఒకటో, రెండో కుటుంబాలున్న పంచాయతీలను నాన్ ఎస్టీ పంచాయతీలుగా 2018లోనే నోటిఫై చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. జిల్లాలో ఇలాంటి తండాలు ఎక్కువగా ఉండగా, ఒకటి, స్వల్ప సంఖ్యలో చిన్న గ్రామపంచాయతీల్లోనూ ఈ పరిస్థితి ఉంది. కొన్ని వార్డుల్లోనూ అదే విధంగా ఉండగా, పారదర్శకంగా కేటాయింపులు చేయలేదనేందుకు ఇది నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

● మాడుగులపల్లి మండలంలో విచిత్ర పరిస్థితి

మాడుగులపల్లి మండలంలోని అభంగాపురం పంచాయతీ సర్పంచ్ పదవి ఎస్టీకి రిజర్వ్ చేయగా, ఆ గ్రామంలో ఒక్క ఎస్టీ ఓటరూ లేకపోవడం గమనార్హం. వార్డుల్లోనూ నాలుగు ఎస్టీలకు రిజర్వ్ చేశారు. గ్రామంలో అధిక జనాభా ఉన్న ఎస్సీలకు ఒక్క వార్డు కేటాయించకపోవడంతో ఇక్కడ రిజర్వేషన్లపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా ఇందుగుల గ్రామ సర్పంచ్ పదవి ఎస్టీకి రిజర్వ్ కాగా, ఇక్కడ రెండంటే రెండే ఓట్లు ఎస్టీలకు ఉన్నాయి. ఈ పంచాయతీలో పదివార్డులుంటే ఇద్దరే ఓటర్లున్న ఎస్టీలకు నాలుగు వార్డులు కేటాయించిన అధికారులు, ఎస్సీ జనాభా ఉన్న గ్రామంలో ఒక్క వార్డు కూడా కేటాయించకపోవడం వెనక..

- మిగతా 8వ పేజీలో...



నేడు సద్దుల బతుకమ్మ

మహిళలకు ప్రీతిపాత్రమైన పండుగ

6

ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



ప్రజాదర్బార్‌లో అధికారులకు ఫోన్‌లో ఆదేశాలు ఇస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రజలు సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. వృద్ధులు, మహిళలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమోదయోగ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు.

రిజర్వేషన్లపై అపోహలు వద్దు

బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

మిర్యాలగూడ, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్లపై ప్రజల్లో అపోహలు అవసరం లేదని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి విలేకరుతో మాట్లాడారు. బీసీల రిజర్వేషన్లతో ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. రాజ్యాంగబద్ధంగా వారికి కల్పించిన రిజర్వేషన్లకు ఎలాంటి ఢోకా ఉండదని అన్నారు. క్యాబినెట్ సబ్‌కమిటీలో అన్ని అంశాలు చర్చించి, శాసనసభలో సభ్యులందరి అంగీకారంతోనే ఏకగ్రీవంగా 42శాతం రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతికి పంపామన్నారు. రిజర్వేషన్లు పెంచాల్సిన కేంద్రలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని చేయనివ్వడం లేదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలే రిజర్వేషన్లను ముందుకు సాగనీయడం లేదన్నారు. రిజర్వేషన్లపై కోర్టు తీర్పును గౌరవిస్తామన్నారు. ఎన్నికల ప్రక్రియ కొనసాగించవచ్చునని కోర్టు చెప్పిందని, అందరి సమక్షంలోనే అధికారులు స్థానిక ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తిచేశారన్నారు. మరో రెండు మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని భావిస్తున్నామన్నారు. పదేళ్లపాటు మునిసిపల్ మంత్రిగా పనిచేసిన కేటీఆర్‌కు మూసీపై ఎలాంటి అవగాహన లేదని అన్నారు. క్యాచ్‌మెంట్ ఏరియా వికారాబాద్ ప్రాంతంలో కురిసిన అధిక వర్షాలకు అనుగుణంగా ప్రతీ గంటకు పర్యవేక్షిస్తూ నీటిని విడుదల చేశామన్నారు. వరద పెరుగుతుండటంతో ప్రభుత్వం మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఇక్కడి ప్రజలను 12 పునరావాస ప్రాంతాలకు తరలించామన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న బురద రాజకీయాన్ని మానుకోవాలని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రజలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో కలిసి రావాలని హితవు పలికారు. అనంతరం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌ను తనిఖీ చేశారు. బస్టాండ్ భవన మరమ్మతుల పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య, తదితరులు ఉన్నారు.



మదర్ డెయిరీ ఎన్నికలపై అధిష్ఠానం నజర్

మదర్ డెయిరీలో అధికార కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల ఓటమిపై టీపీసీసీ అధిష్ఠానం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి రెండు డైరెక్టర్ స్థానాలకు, నకిరేకల్ నియోజకవర్గం నుంచి ఒక మహిళా డైరెక్టర్ స్థానానికి ఈ నెల 27న హయత్‌నగర్‌లోని మదర్ డెయి రీ ప్రధాన కార్యాలయంలో ఎన్నికలు జరిగాయి. తుంగతుర్తిలో రెండు డైరెక్ట ర్ స్థానాలకు ఐదుగురు, నకిరేకల్ ఒక డైరెక్టర్ స్థానానికి నలుగురు బరిలో నిలిచారు. మూడు డైరెక్టర్లకు పోటీ నిర్వహించగా, రెండు స్థానాల్లో బీఆర్ఎస్ బలపరిచిన, ఒక స్థానంలో కాంగ్రెస్ మద్దతు తెలిపిన అభ్యర్థులు గెలుపొందారు. ఈ అంశాన్ని అధికార పార్టీ వర్గాలు జీర్ణించుకోలేక పోతున్నాయి.

- (ఆంధ్రజ్యోతి,యాదాద్రి)

నల్లగొండ-రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం పాలకవర్గంలో మెజార్టీ డైరెక్టర్లు కాంగ్రెస్‌కు చెందిన వారు ఉన్నారు. అయినా ఈ స్థానాల్లో ఎలా ఓటమి చెందిందని పార్టీ శ్రేణుల్లో అంతర్మథనం మొదలైంది. ఆలేరు నియోజకవర్గంలోనే అత్యధిక ఓటర్లు ఉండగా, వీరంతా అధికార పార్టీని ఆదరించలేదా? అనే చర్చ మొదలైంది. మరోవైపు ఎన్నికలకు ఒక రోజు ముందుగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అధికార పార్టీకి చెందినవారు బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు ఓటమి చెందేలా ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మూడు స్థానాల్లో రెండు కాంగ్రెస్, ఒకటి బీఆర్ఎస్‌కు చెందిన వారు గెలుస్తారని అంచనా వేయగా, తలకిందులైంది. రెండు కీలక జనరల్ డైరెక్టర్ స్థానాల ను బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. అధికార పార్టీకి చెందిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి బీఆర్ఎస్‌తో అపవిత్రంగా పొత్తు పెట్టుకున్నారని ఎమ్మెల్యే సామేలు బహిరంగంగా ఆరోపించారు. ఈ అంశాన్ని టీపీసీసీ దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఊహించని విధంగా రెండు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందడటంతో అధికార పార్టీ నేతలు షాక్‌కు గురయ్యారు. ఎమ్మెల్యే సామేలు చేసిన ఆరోపణలపై అధిష్ఠానం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్టు సమాచారం. మరోవైపు కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆరోపణలు, ప్రత్యారోపణలతో బీఆర్ఎస్ అప్రమత్తమై రెండు స్థానాలపై దృష్టి కేంద్రీకరించి, కైవసం చేసుకుందనే ప్రచారం జరుగుతోంది.

స్థిరాస్తుల అమ్మకాలే శరణ్యమా?

మదర్ డెయిరీ ప్రతీ నెల నిర్వహణ, వడ్డీలకు సుమారు రూ.4కోట్ల నుంచి రూ.5కోట్ల ఖర్చు వస్తోంది. అందులో వడ్డీకి రూ.40లక్షలు చెల్లిస్తున్నారు. మదర్ డెయిరీ అప్పులు తీర్చేందుకు ప్రభుత్వం నుంచి ప్రత్యేక గ్రాంట్ మంజూరుకు పాలకవర్గం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. సంస్థను నష్టాల నుంచి గట్టెక్కించేందుకు స్థిరాస్తులు విక్రయానికే పాలకవర్గం మొగ్గుచూపుతోంది. 10మందితో నియమించిన కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల, మిర్యాలగూడ, తదితర ఆస్తులు విక్రయించడం ద్వారా సంస్థకు రూ.55కోట్ల మేర సమకూరే అవకాశం ఉందని ఆశాభావంతో ఉంది. దీంతో పాల బిల్లులు చెల్లించాలని సంస్థ చూస్తోంది.

పాల బిల్లుల చెల్లింపులో జాప్యమే కారణమా?

మదర్ డెయిరీ అప్పుల కారణంగా పాడి రైతులకు బిల్లుల చెల్లింపు కష్టతరంగా మారింది. ప్రతి 15 రోజులకోసారి బిల్లులు చెల్లించాల్సి ఉండగా నెలల తరబడి పాల బిల్లుల కోసం రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థి తి నెలకొంది. బిల్లులు సకాలంలో మంజూరు కాకపోవడంతో పాడి రైతులు పశు పోషణకు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. పాడి రైతులకు ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు ఏర్పాటైన నల్లగొండ-రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం(మదర్ డెయిరీ) అప్పుల ఊబిలో చిక్కుకుం ది. ప్రస్తుతం రూ.35కోట్లకు పైగా వివిధ బ్యాంకుల్లో అప్పులు ఉన్నాయి. నెలకు రూ.45లక్షల మేరకు వడ్డీ చెల్లించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రైతులకు సకాలంలో సంస్థ బిల్లులు చెల్లించలేకపోతోంది. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో నార్మూల్ పరిధిలో మొత్తం 294 పాల సంఘాలు ఉన్నాయి. పాలసంఘాల ద్వారా నిత్యం 50వేల నుంచి 60వేల లీటర్ల పాలు సేకరిస్తున్నారు. అయితే ఈ సీజన్‌లో మదర్ డెయిరీ గతంలో 1.20లక్షల లీటర్లు పాలు సేకరించేది. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో రైతులు సొసైటీకి పాలు పోయడంలేదు. పాడి రైతులకు నెలవారీగా బిల్లులు చెల్లించాలని పాల సంఘాల చైర్మన్లు పాలకవర్గానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటివరకు ఆరు బిల్లుల వరకు రైతులకు చెల్లించాల్సి ఉంది. మొత్తం రూ.22కోట్ల మేర బకాయి పడింది. ప్రస్తుతం పాలకవర్గం మదర్ డెయిరీని లాభాల బాట పట్టించి రైతులకు ఏ మేరకు ప్రయోజనం చేకూరుస్తుందనే అంశం చర్చనీయాంశమైంది. ప్రస్తుత పాలకవర్గం డెయిరీని జాతీయ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు(ఎన్‌డీడీబీ)కు అప్పగించేందుకు సన్నాహాలు చేస్తోంది.

ఎస్‌ఐపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



సాయిసిద్దును పరామర్శిస్తున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

దామరచర్ల, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొత్తపేటతండాకు చెందిన సాయిసిద్ధుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. యూరియా కోసం ధర్నా చేసిన విషయంలో పోలీసులు సాయిసిద్ధును విచారణ పేరుతో స్టేషన్‌కు పిలిచి కొట్టారని కమిషన్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆదివారం సాయిసిద్ధు ఇంటికి వెళ్లి కమిషన్ చైర్మన్ వెంకటయ్య పరామర్శించి మాట్లాడారు. పోలీసులు ప్రజలను రక్షించే విధంగా ఉండాలే తప్పా శిక్షించడమేంటని ప్రశ్నించారు. సీఎం సైతం ఫ్రెండ్లీ పోలీస్‌గా ఉండాలని సూచిస్తున్నారని, స్థానిక పోలీసులు, ఎస్ఐ మాత్రం అందుకు విరుద్ధంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించడం దారుణమన్నారు. ఈ విషయంపై సమగ్ర విచారణ నిర్వహించాలని సీఎంతో మాట్లాడుతానని తెలిపారు. అదేవిధంగా ఎస్సీశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో ఈ విషయంపై మాట్లాడానన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉన్నతాధికారులతో చర్చిస్తానని తెలిపారు. ఆయన వెంట ఎస్సీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాథోడ్ రాంబాబు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ, గిరిజన సంక్షేమ అధికారి ఛత్రునాయక్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, తహసీల్దార్ జవహర్‌లాల్ ఉన్నారు.

చరిత్ర తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలి

పురావస్తుశాఖ సంచాలకుడు అర్జున్‌రావు



పానగల్ ఆలయాన్ని పరిశీలిస్తున్న పురావస్తుశాఖ సంచాలకుడు అర్జున్‌రావు

నల్లగొండ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఆలయాల, శిల్ప సంపద చరిత్ర భక్తులకు, పర్యాటకులకు తెలిసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని పురావస్తుశాఖ సంచాలకుడు, రిటైర్డ్ ప్రొఫెసర్ అర్జునరావు అన్నారు. ఆదివారం పానగల్‌లోని పచ్చల, ఛాయా సోమేశ్వర ఆలయాలను, జిల్లా పురావస్తు ప్రదర్శనశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయ గోడలపై ఉన్న వైట్ వాష్‌ను వెంటనే రసాయనిక శుద్ధిచేసి శిల్ప సంపదను భక్తులు స్పష్టంగా చూసేలా చేయాలన్నారు. పర్యాటకులకు ఆలయాల చరిత్ర వివరించడానికి ఒక టూరిస్ట్ గైడ్‌ను నియమించాలని, పచ్చల, ఛాయా సోమేశ్వరస్వామి ఆలయాల సంరక్షణ పనులు చేపట్టాలన్నారు. పురావస్తు ప్రదర్శన శాఖ జిల్లాకే తలమానికమైందని, కొత్తగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. పురావస్తుశాఖ సిబ్బంది తయారు చేసిన అంచనాలను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సంచాలకుడు డాక్టర్ పి.నాగరాజు, ఎన్.నర్సింగ్‌నాయక్, ఎంజీయూ చరిత్రకారుడు డాక్టర్ కిషోర్, పాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదయ్య, ఎల్లయ్య, శ్రీనివాస్, పాల్గొన్నారు.

హామీలను గాలికివదిలేసిన ప్రభుత్వం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీచేస్తున్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

తిప్పర్తి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): అధికారం కోసం కాంగ్రెస్ ఉచిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత పథకాలను గాలికి వదిలేసిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ బాకీ కార్డులను మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి ప్రజలకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపుతో నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు మరణశాసనం రాసినట్లే అవుతుందని అన్నారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ పార్టీకి సోయిలేదని ఎద్దేవా చేశారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెరిగితే ఇక్కడి పొలాలు బీళ్లుగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులందరితో కలిసి దీనిపై పోరాడుతామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి నిత్యం కమీషన్లు, పంపకాలు తప్పితే రైతాంగ సమస్యలపై అవగాహన లేదన్నారు.

నల్లగొండ జిల్లా నుంచి ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉన్నా ఆయనకు అవగాహన లేదని విమర్శించారు. మరో మంత్రి కోమటిరెడ్డికి హంగులు, ఆర్భాటాలు తప్ప ప్రజా సంక్షేమం ఏమాత్రం పట్టదన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రెండు, మూడు రోజుల్లో ఒక కార్యక్రమాన్ని చేపట్టి ఆల్మట్టి డ్యామ్ నిర్మాణ ఎత్తును అడ్డుకుంటామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన గురువు చంద్రబాబుకు గురుదక్షిణగా నీటి హక్కులను కట్టబెడుతున్నారని ఆరోపించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ తండు సైదులుగౌడ్, నాయకులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, వనపర్తి నాగేశ్వర్‌రావు, కందుల లక్ష్మయ్య, ఊట్కూరి సందీప్‌రెడ్డి, కొమ్ము గిరిమాదిగ, షైనం నాగేందర్, బుక్క నర్సింహ, గుండెబోయిన సైదులు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

త్రిపుల్‌ఆర్ బాధితులతో కలిసి పోరాటం

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నర్సింహులు



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు

గట్టుప్పల, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): త్రిపుల్ ఆర్ బాధితుల పక్షాన తెలుగుదేశం పార్టీ నిలబడి పోరాటం చేస్తుందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. టీడీపీ బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని అన్నారు. త్రిబుల్‌ఆర్‌తో భూమి కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం సమానమైన భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేద రైతులను ఇబ్బంది పెట్టేందుకే అలైన్‌మెంట్ మార్చారని, ఇది సరికాదన్నారు. బాధిత రైతుల పక్షాన టీడీపీ పోరాటం చేస్తుందని అన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే హైదరాబాద్‌తోపాటు తెలంగాణ అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు. గతంలో ఎన్టీఆర్ నల్లగొండ గడ్డ నుంచి పోటీచేశారని, అదే పోరాట పటిమతో చంద్రబాబు నిర్ణయం మేరకు స్థానిక ఎన్నికల్లో పోటీ ఉంటుందన్నారు. టీడీపీ బలోపేతమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కుందారపు కృష్ణమాచారి, నియోజకవర్గ ఇన్‌చార్జి బడుగు లక్ష్మయ్య, గోసుకొండ వెంకటేశం, కొలను వేణుగోపాల్‌రెడ్డి, ఎండి.షరీఫ్, పార్టీ మండల అధ్యక్షులు గడ్డం కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి.పాషా, అంజయ్య, పార్వతమ్మ, శ్రీశైలం, మురళీధర్, జయేందర్, తదితరులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి దేవిగా..

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వైభవంగా కొనసాగుతున్నాయి. అమ్మవారిని రోజుకో విధంగా పూజిస్తూ భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న అమ్మవారిని ఆదివారం రాజరాజేశ్వరిదేవిగా అలంకరించి పూజలు చేశారు.


చింతపల్లిలో..



నల్లగొండలోని శ్రీనగర్ కాలనీ, నందీశ్వర కాలనీల్లో..


వేములపల్లిలో..


సూర్యాపేటలో..


నకిరేకల్ మండలం చందుపట్లలో..

గ్రూప్స్ ఫలితాల్లో మనోళ్లు

● ఉద్యోగాలు సాధించిన ఉమ్మడి జిల్లావాసులు


పాలకూరి వంశీ

మునుగోడు రూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మునుగోడు మండలం సింగారం గ్రామానికి చెందిన పాలకూరి వంశీ గ్రూప్-2లో ఉద్యోగం సాధించారు. ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఫలితాల్లో సెక్రటేరియట్‌లో జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో (జీఏడీ) ఏఎస్‌వో ఉద్యోగానికి వంశీ ఎంపికయ్యారు. గ్రామంలో గీత కార్మికుడైన పాలకూరి అంజయ్య పెద్ద కుమారుడు వంశీ పట్టుదలతో చదివి తన లక్ష్యాన్ని చేరుకున్నాడు. గ్రూప్-1లో 435 మార్కులు సాధించినప్పటికీ 25 మార్కుల దూరంలో ఆగిపోయారు.


గోపిచంద్, కలామ్‌ను సన్మానిస్తున్న సీఐ

యాదగిరిగుట్ట రూరల్: గ్రూప్-2 ఫలితాల్లో యాదగిరిగుట్ట పట్టణ ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు మండల గోపిచంద్ 207 ర్యాంకు సాధించి అసిస్టెంట్ షెడ్యూల్ క్యాస్ట్ డెవపల్‌మెంట్ ఆఫీసర్, షేక్ అబ్దుల్ కలామ్ అజాద్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఫైనాన్స్ విభాగంలో ఉద్యోగం సాధించారు. గుట్ట ట్రాఫిక్ సీఐ ఎలగొండ కృష్ణ వారిని సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు రాజు, దేవేందర్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణానికి చెందిన ఏలూరి సత్యలక్ష్మీ-బాల్‌నర్సయ్యల కుమారుడు సచిన్ అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ హ్యాండ్లూమ్ ఉద్యోగం సాధించారు.


సచిన్


రాంనర్సిరెడ్డి

మాడ్గులపల్లి: మండలంలోని అభంగాపురం గ్రామానికి చెందిన మోర్తాల రాంనర్సిరెడ్డి గ్రూప్-2 ఫలితాల్లో 241వ ర్యాంక్ సాధించి సెక్రటేరియట్‌లోని జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా కొలువు సాధించారు. చిన్నతనంలోనే తండ్రి శేఖర్‌రెడ్డిని కోల్పోయినప్పటికీ ఉద్యోగం సాధించాలన్న తపనతో కష్టపడి ఉన్నత ఉద్యోగం సంపాదించారు. గ్రూప్-3 పరీక్షా ఫలితాల్లో కూడా 352వ ర్యాంకు సాధించారు.

అటెండర్ కుమార్తె.. ఆడిట్ ఆఫీసర్


దీపిక

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ ప్రాజెక్టులో అటెండర్‌గా పనిచేస్తున్న అలుపూరి శ్రీనివాస్ కుమార్తె దీపిక గ్రూప్-1లో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించారు. సాగర్ హిల్‌కాలనీకి చెందిన అలుపూరి శ్రీనివాస్-వెంకటరమణ దంపతుల కుమార్తె దీపిక రెండు పర్యాయాలు గ్రూప్-1 మెయిన్స్ వరకు వెళ్లారు. మూడో ప్రయత్నంలో రాష్ట్రస్థాయిలో 678వ ర్యాంకు సాధించి అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించారు.


సతీష్


సంకీర్త్

మోతె: ఈ నెల 25న విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో 323 ర్యాంకుతో ఎంపీడీవో కొలువు సాధించారు మోతె మండలం అన్నారిగూడెం గ్రామానికి చెందిన పోటు ఉపేందర్ కుమారుడు పోటు సంకీర్త్. అదే విధంగా సిరికొండ గ్రామానికి చెందిన గుణగంటి ఉప్పయ్య కుమారుడు ఎంపీడీవోగా ఎంపికయ్యారు.

చింతపల్లి: నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని ఘడియాగౌరారం గ్రామానికి చెందిన పల్లపు ఈశ్వరయ్య, భార్య వెంకటమ్మల కుమార్తె ఝాన్సీ గ్రూప్-1లో ప్రతిభ కనబరిచి ఎంపీడీవోగా ఎంపికయ్యారు. ఝాన్సీ ఎంపికపట్ల బంధువులు, గ్రామస్థులు హర్షం వ్యక్తంచేసి సన్మానించారు.


రాజశేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి: తెలంగాణ గ్రూప్-2 ఫలితాల్లో భూదాన్‌పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కంచర్ల రాజశేఖర్‌రెడ్డి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (సాధారణ పరిపాలన విభాగం, సచివాలయం)గా ఎంపికయ్యారు.


ఖుషీల్

సూర్యాపేటఅర్బన్: గ్రూప్-1 ఫలితాల్లో జనరల్ కేటగిరీలో రాష్ట్రస్థాయిలో 63వ ర్యాంక్, రిజర్వేషన్ కేటగిరిలో 3వ ర్యాంక్ సాధించాడు సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన కొత్తపల్లి ఖుషీల్. జిల్లా కేంద్రానికి చెందిన కొత్తపల్లి శివకుమార్-రేణుక దంపతుల కుమారుడు ఖుషీల్. ఆదివారం ములుగు జిల్లా కలెక్టరేట్‌లో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.


శివాజీ


ఆత్మకూర్(ఎస్): గ్రూప్-2 ఫలితాల్లో మండల పరిధిలోని బొప్పారానికి చెందిన భాష్పంగ లింగయ్య, కనకమ్మ దంపతుల చిన్న కుమారుడు శివాజీ మంచి మార్కులు సాధించి, ఉద్యోగం సాధించారు. శివాజీ గ్రూప్-2 ఉద్యోగానికి ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.


వీణ

హుజూర్‌నగర్: మహిళా, శిశు సంక్షేమ శాఖ గ్రేడ్-1 విస్తరణాధికారిగా హుజూర్‌నగర్ పట్టణంలోని గోవిందాపురానికి చెందిన బాపనపల్లి వీణ ఎంపికయ్యారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ శనివారం విడుదల చేసిన ఫలితాల్లో గ్రూప్-2 క్యాడర్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించి విస్తరణాధికారిగా ఎంపికయ్యారు. జోనల్-5లో 13వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 194వ ర్యాంకు సాధించి ఆ ఉద్యోగాన్ని దక్కించుకున్నారు.

ఆరోగ్య ప్రదాయిని.. బతుకమ్మ

● బతుకమ్మ ఫలహారాల్లో బలాన్నిచ్చే పోషకాలు ● మహిళలకు ప్రీతిపాత్రమైన పండుగ ● నేడు సద్దుల బతుకమ్మ



మోత్కూరు, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో బతుకమ్మ పండుగ ఆడపచుల్లో ఆధ్యాత్మికతను, ఆనందాన్ని నింపే పండుగే కాదు ఆరోగ్య ప్రదాయిని కూడా. ఎంగిలి పువ్వు బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ పండుగ మహిళలకు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కలిగించడంతోపాటు బతుకమ్మ పండుగ సందర్భంగా చేసే ఫలహారాలు పోషకాలు అందిస్తాయి. తొమ్మిది రోజులు బతుకమ్మ ఆడటంతో వారికి శారీరక వ్యాయమం జరుగుతంది. పూలు తెచ్చి బతుకమ్మ పేర్చడం, పలువురు ఒక చోట చేరి ఆడి, పాడటంతో వారికి మానసిక ఆనందం కలుగుతుంది. గౌరమ్మను చేసి పూజించడం ఆధ్యాత్మికతను పెంచుతుంది. తొమ్మిది రోజులు బతుకమ్మకు రోజుకో తీరు ఫలహారాలు చేసి ఇస్తినమ్మ వాయనం... పుచ్చుకుంటినమ్మ వాయనం అంటూ పంచుకోవడం, వాటిని తినడంతో మహిళలకు బలాన్ని ఇచ్చే పోషకాలు అందుతాయి. తొమ్మిది రోజులు రోజుకో తీరు ఫలహారాలు చేయని మహిళలు కూడా సద్దుల బతుకమ్మ పండుగ రోజు పలు రకాల ఫలహారాలు చేసి బతుకమ్మకు సద్దులు కడతారు (నైవేద్యంగా పెడతారు).

సద్దుల బతుకమ్మ రోజు చేసే ఫలహారాలు

సద్దుల బతుకమ్మ రోజు సజ్జలతో బెల్లం కలిపి సజ్జ ముద్దలు, నువ్వుల ముద్దలు, పెసర ముద్దలు, పెరుగన్నం, పులిహోర చేసి బతుకమ్మ వద్ద పెట్టి (సద్దులు కట్టి)ఆరగిస్తారు. సీతాఫలాలు కూడా పెడతారు.

సజ్జ ముద్దల్లో పోషకాలు

సద్దుల బతుకమ్మ అంటే అందరికీ సజ్జ ముద్దలు గుర్తొస్తాయి. సజ్జ ముద్దలు పెట్టడం వల్లే సద్దుల బతుకమ్మ అని పేరొచ్చిందంటారు. సజ్జలు వేయించి పిండి పట్టించి బెల్లంతో ముద్దలు చేస్తారు. వీటిల్లో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉండి, పీచు పదార్థాలు, ప్రొటీన్లు, కాల్షియం అధికంగా ఉంటాయి. ఇవి త్వరగా జీర్ణమవడంతోపాటు బెల్లం కలువడంతో ఐరన్ కూడా లభిస్తుంది.

నువ్వుల ముద్దలు

నువ్వుల ముద్దల్లో అమైనోయాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీర ఆరోగ్యానికి ముఖ్యమైనవి. ఇందులో లభించే జింక్, కాల్షియం ఎముకల దృఢత్వాన్ని పెంచుతాయి.

పెరుగన్నం, పులిహోర

సద్దుల బతుకమ్మ రోజు పెరుగన్నం, పులిహోర బతుకమ్మకు సద్ది కడతారు. పెరుగన్నం కలిసి కొంత సేపు బతుకమ్మ వద్ద ఉంచడంతో కొంత పులిసినట్టవుతుంది. పెరుగన్నంలో పల్లీలు, వివిధ రకాలు చిరుధాన్యాలు కలుపుతారు. పులిహోరలో వాడే చింతపండులో విటమిన్-సీ అధికంగా ఉంటుంది. పెరుగన్నం, పులిహోర తినడంతో ప్రొటీన్లు, కాల్షియం, సీ విటమిన్, విటమిన్ బీ-6, బీ-12 వంటి పోషకాలు అందుతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీతాఫలాల్లో కూడా పలు రకాల పోషకాలు ఉంటాయి.

పుట్టింటికి వచ్చే పండుగ

ఆడపడుచులు బతుకమ్మ పండుగకు పుట్టింటికి వచ్చి ఆహ్లాదంగా గడుపుతారు. పూలు తెచ్చి బతుకమ్మలు పేర్చి, బతుకమ్మ మధ్యన పసుపుతో చేసిన గౌరమ్మను పెట్టి, సద్దులు కట్టి పూజిస్తారు. సాయంత్రం నూతన వస్త్రాలు ధరించి మైదానానికి తీసుకెళ్లి ఆడి, పాడి చెరువులో నిమజ్జనం చేస్తారు. దీంతో ఎంతో ఆనందాన్ని పొందుతారు.

నేడు సద్దుల బతుకమ్మ



సూర్యాపేటఅర్బన్: తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగ సంబురాల్లో భాగంగా నేడు సద్దుల బతుకమ్మను జరుపుకోనున్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆదివారం జిల్లాకేంద్రంలో ప్రజలు పూలను కొనుగోలు చేయడంతో సందడి నెలకొంది. బతుకమ్మ పండుగ సందర్భంగా వినియోగ దారుల అవసరం తగ్గట్లుగా వ్యాపారులు పూలను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. బంతిపూలు, చామంతి పూలు కిలో రూ.150 నుంచి రూ.200 వరకు ధరలు పలుకుతున్నాయి. మామూలు రోజుల్లో బంతి, చామంతిపూలు రూ.100లోపు ఉండగా, పండుగ రోజు కావడంతో అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. సద్దుల బతుకమ్మకు జిల్లాకేంద్రంలోని సద్దుల చెరువు, రైతు బజార్ వద్ద, పట్టణంలోని పలు ప్రాంతాల్లో బతుకమ్మ పండుగ నిర్వహించేందుకు చెరువు కట్టపై లైటింగ్ ఏర్పాటుచేశారు.

చౌటుప్పల్ టౌన్: సద్దుల బతుకమ్మ పండుగపై ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలతో ప్రజల్లో అయోమయ పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 30న సద్దుల బతుకమ్మ పండుగను నిర్వహించుకోవాలని మునిసిపల్ కమిషనర్ ప్రకటన విడుదల చేయగా, అమ్మ వారి విగ్రహాలను ప్రతిష్ఠించిన 9రోజులకు అంటే ఈ నెల 29న బతుకమ్మ పండుగ జరుపుకోవాలని స్థానిక సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రధాన అర్చకుడు పెద్ది సుధాకర్‌శర్మ ప్రకటించారు.

కళ కళలాడుతున్న మార్కెట్


నల్లగొండలోని ఓ దుకాణంలో సందడి


నల్లగొండ కల్చరల్: దసరా పండుగ మార్కెట్ అంతా కళకళలాడుతుంది. రెండు రోజుల నుంచి ఎక్కడ చూసినా అన్ని దుకాణాలు రద్దీగా మారాయి. కొన్ని దుకాణాల యజమానులు డిస్కౌంట్లతో వినియోగదారులను ఆకట్టుకుంటున్నారు. జిల్లాకేంద్రంలో మగువల మనసు దోచుకునేందుకు వస్త్ర ప్రపంచం సిద్ధమైంది. వస్త్ర దుకాణాలు, లేడీస్ ఎంపోరియాలు, కిరాణం దుకాణాలు, టపాకాయ షాపులు, సరికొత్త స్టాక్‌తో దర్శనమిస్తున్నాయి. మహిళలను ఆకర్షించే విధంగా వ్యాపారులు పోటాపోటీగా డిస్కౌంట్లు ఇస్తున్నారు. మహిళలు, యువతీ, యువకుల అభిరుచులకు అనుగుణంగా వస్త్రవ్యాపారులు నూతన డిజైన్ల రెడీమేడ్ దుస్తులను విక్రయిస్తున్నారు. వివిధ రకాల చీరలు, పంజాబీ డ్రెస్‌లు వివిధ రాష్ట్రాలనుంచి దిగుమతి చేసుకున్నారు. యువకులు, పిల్లలకోసం కాటన్, పాలిస్టర్, అరవింద్ కాటన్, మయూర్, రేమాండ్స్ తదితర పేరొందిన కంపెనీల దుస్తులను అందుబాటులో ఉంచారు. దసరా పండుగ, దీపావళి పండుగ సీజన్ కావడంతో ప్రతీరోజు రూ.లక్షల వ్యాపారం జరుగుతున్ననట్లు సమాచారం. ఇటీవల కాలంలో జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. చెరువులు, కుంటలు నిండి అలుగులు పోస్తున్నాయి. దీంతో ప్రజల్లో ఆనందోత్సవాలు వెల్లివిరిస్తున్నాయి. ఏడు రోజుల నుంచి బతుకమ్మ ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. మూడు రోజుల్లో దసరా పండుగ జరగనున్న దృష్ట్యా కుటుంబ సమేతంగా కొత్త వస్త్రాలు కొనుగోలు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రకాశంబజార్, వస్త్రలత బజార్, హైదరాబాద్ రోడ్‌లోని వస్త్రదుకాణాలు, సిమెంట్ రోడ్, ఎస్బీటీ మార్కెట్, ఎల్‌పిటీ మార్కెట్లలోని వ్యాపార సంస్థలు కొనుగోళ్లతో బిజీగా మారాయి. దసరా అనగానే కొత్త దుస్తువులు, పిండి వంటలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. దీంతో కిరాణ దుకాణాలు నిత్యావసర సరుకులతో బిజీగా మారాయి. అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే వ్యాపారులు లక్ష్మీబాంబులు, చిచ్చుబుడ్లు, తోక టపాకాయలు, ఉల్లిగడ్డ, రాకెట్ బాంబులు విక్రయిస్తున్నారు. వాటిని ఇప్పటికే ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకొని నిల్వ ఉంచారు.

మత్తు రహిత సమాజం కోసం..


బైక్‌యాత్ర నిర్వహిస్తున్న ప్రభాకర్

నల్లగొండ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌లాంటి మత్తు సమాజం కోసం ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ నిర్వహిస్తున్న జన చైతన్య బైక్ యాత్ర ఆదివారం నల్లగొండ జిల్లాకేంద్రానికి చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులపాటు సుమారు 1300 కిలోమీటర్లు వివిధ జిల్లాలో తిరిగి యువతను చైతన్యం చేసినట్లు తెలిపారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు తీసుకోవడంతో అనేక అనర్థాలు జరుగుతాయన్నారు. యువత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని బాగా కష్టపడి చదువుకుని తల్లిదండ్రులకు పేరు తీసుకరావాలన్నారు. సూర్యాపేట నుంచి యాత్ర ప్రారంభించి ఖమ్మం, మహబూబాబాద్, హనుమకొండ, కరీంనగర్, సిద్దిపేట, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లానుంచి నల్లగొండ జిల్లాలోకి ప్రవేశించినట్లు తెలిపారు.

బుద్ధవనాన్ని సందర్శించిన ఆర్‌ఎస్‌పీ


బుద్ధవనంలో ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

నాగార్జునసాగర్, సెప్టెంబరు28 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో బుద్ధవనం ప్రాజెక్టును బీఆర్‌ఎస్ రాష్ట్రనేత ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదివారం సందర్శించారు. సాగర్‌లో రెండు రోజులుగా జరుగుతున్న స్వేరోస్ బూట్ క్యాంపులో పాల్గొనడానికి సాగర్‌కు వచ్చిన ఆయన బుద్ధవనాన్ని సందర్శించారు. అక్కడ చరిత వనం, జాతక వనం, స్థూపవనం, ధ్యాన వనం, మహా స్థూపాలను తిలకించారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు పంచశీల కండువాతోపాటు బుద్ధవనం జ్ఞాపికను అధికారులు అందజేశారు.

విద్యుదాఘాతంతో యువరైతు మృతి

● పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి..


ఘటనాస్థలిలో సతీష్ మృతదేహం, (ఇన్‌సెట్‌లో)ఫైల్

గుర్రంపోడు, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై ఓ యువరైతు మృతి చెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని కొప్పోలు గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కొప్పోలు గ్రామానికి చెందిన బొంగరాల సతీష్(26) అనే యువరైతు తనకున్న రెండు ఎకరాల భూమిలో వరి సాగు చేశాడు. రోజూ మాదిరిగానే ఆదివారం ఉదయం వరి పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. మోటారుకు చెందిన స్టార్టర్‌కు విద్యుత్ సరఫరా కాకపోవడంతో ఫ్యూజ్‌లను మార్చే ప్రయత్నంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సతీష్ తండ్రి చిన్నతనంలోనే మృతి చెందటంతో ఇంటర్ వరకు చదివి వ్యవసాయంతో పాటు ఇతర కూలీ పనులకు వెళ్తూ కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. సతీష్‌కు నలుగురు అక్కాచెల్లెళ్లు ఉండగా, వారందరికీ వివాహం చేశాడు. సతీష్‌కు వివాహం కాలేదు. తల్లి అలివేలుకు తోడుగా ఉంటూ గ్రామంలోనే వ్యవసాయంతో పాటు ఇతర కూలీ పనులకు వెళ్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గ్రామంలో సౌమ్యుడిగా గుర్తింపు తెచ్చుకున్న సతీష్ మృతిపై స్నేహితులు విచారం వ్యక్తం చేశారు. చేతికందిన కుమారుడు మృతి చెందటంతో తల్లి అలివేలు రోదన పలువురిని కలిచివేసింది. తల్లి అలివేలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధు తెలిపారు.

సంతానలేమితో వివాహిత ఆత్మహత్య


అశ్విని(ఫైల్)

యాదగిరిగుట్ట రూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): సంతాన లేమితో వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఆదివారం యాదగిరిగుట్ట సీఐ బొడ్డుపల్లి భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన కల్లెపల్లి అశ్విని (30)కి 11 సంవత్సరాల క్రితం వివాహమైంది. ఇప్పటివరకు తమకు సంతానం కలుగలేదని కొంతకాలంగా ఆందోళన చెందుతూ మనస్తాపానికి గురై శనివారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. అశ్విని తల్లి శారద ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి పోస్టుపార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్లు ఆయన వివరించారు.


చికిత్స పొందుతూ టీచర్ మృతి


మమత(ఫైల్)

మోత్కూరు, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): భువనగిరి మండలం చందుపట్ల గ్రామ శివారులో ఈ నెల 26న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన చేకూరి విజయనిర్మల అలియాస్ మమత (45) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. హైదరాబాద్ వెళ్లి ఈనెల 26న తన బంధువుల కారులో స్వగ్రామానికి తిరిగి వస్తుండగా చందుపట్ల శివారులో కారు అదుపు తప్పి రోడ్డు పక్కన గుంతలోకి వెళ్లి చెట్టును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో నాలుగేళ్ల బాలుడు అభిరామ్ (మమత చెల్లె కుమారుడు) అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. తీవ్రంగా గాయపడిన విజయనిర్మలను హైదరాబాద్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమె సుమారు 20 ఏళ్లుగా ప్రైవేటు పాఠశాలల్లో టీచర్‌గా పనిచేస్తున్నారు. మమతకు భర్త చేకూరి మల్లేషం, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

బాలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

● వర్రె వెంకటేశ్వర్లు


బాలమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న వెంకటేశ్వర్లు

రామగిరి, సెప్టెంబరు, 28 (ఆంధ్రజ్యోతి): బాలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యుడు వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో బాలమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. యాదవ కులములోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా 1968లో ఉద్యోగం సాధించి ఎంతోమంది విద్యార్థులకు విద్యతోపాటు విజ్ఞానాన్ని అందించారన్నారు. కార్యక్రమంలో స్థానిక మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గోలి మధూసూదన్‌రెడ్డి, బండారు ప్రసాద్, పిల్లి రామరాజు యాదవ్, కాంగ్రెస్‌నేత అల్లి సుభాష్ యాదవ్, పల్లెబోయిన శ్యాంసుందర్, మల్లికార్జున్, శివశంకర్, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ పంచపరివర్తన్‌తో ముందుకెళ్తోంది


మాట్లాడుతున్న ఎక్కా చంద్రశేఖర్

● ఆర్‌ఎస్‌ఎస్ దక్షిణ మధ్య సేవా ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్

రామగిరి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్).. పంచ పరివర్తన్ అనే సిద్ధాంతంతో ముందుకు వెళ్తోందని ఆర్‌ఎస్‌ఎస్ దక్షిణ మధ్య సేవా ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని హిందూపూర్ బస్తీ ఆధ్వర్యంలో పాతబస్తీ చౌరస్తా నుంచి పురవీధుల గుండా పదసంచాలన్ సాగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ విజయదశమి నాటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందన్నారు. దేశం.. ధర్మం కోసం ఏర్పడిన ఆర్‌ఎస్‌ఎస్ హిందులను సంఘటితం చేస్తూ ముందుకు వెళ్తుందన్నారు. పంచ పరివర్తన్ సిద్ధాంతంలో కుటుంబ వ్యవస్థ, స్వదేశీ భావన, సామాజిక చైతన్యం, పర్యావరణం, పౌరవిధులు ఉంటాయన్నారు. హిందూ సంస్కృతీ, సంప్రదాయలను, సనాతన ధర్మాన్ని పాటిస్తుందన్నారు. హిందువుల్లో కులాలనే వ్యవస్థ పక్కన పెట్టాలని సూచించారు. అదేవిధంగా స్వదేశీపై అభిమానం కలిగి ఉండాలన్నారు. స్వదేశంలో తయారైన వస్తువులనే కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో నగర సంచాలక్ దోసపాటి శ్రీనివాస్ శర్మ, కార్యకర్తలు, సురిగి యాదగిరి, లకడాపురం వెంకన్న, మామిడి శ్రీవణ్, కస్పరాజు వెంకన్న, కూరెళ్ల భూపతి, బాలయ్య, అక్కనెపల్లి బలరాం, గోవర్ధన్, సత్తు శివ, సాయితేజ, తిరుమలేష్, లక్ష్మి, ప్రసన్న, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

వెనుక.. ముందు లారీలు..మధ్యలో కారు

● భువనగిరిలో తప్పిన ప్రమాదం


ధ్వంసమైన కారు వెనుకభాగం

భువనగిరి టౌన్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రమాదాల జోన్‌గా మారిన భువనగిరిలోని జగదేవ్‌పూర్ చౌరస్తాలో ఆదివారం పెనుప్రమాదం తృటిలో తప్పింది. తూప్రాన్‌నుంచి భువనగిరి వైపు వస్తున్న లారీ స్థానిక జగదేవ్‌పూర్‌చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిగ్నల్‌పడటంతో ఆగింది. అదే సమయంలో వెనుకనుంచి అదే మార్గంలో వస్తున్న కారు అదుపుతప్పి నిలిచి ఉన్న లారీని ఢీకొట్టింది. అలాగే అదేమార్గంలో వస్తున్న మరో లారీ నిలిచి ఉన్న కారును వెనుకనుంచి ఢీకొట్టింది. కారులో డ్రైవర్‌తోపాటు మరో ఇద్దరు ఉన్నారు. క్షణాల వ్యవధిలో కారుకు వెనక, ముందు లారీలు ఢీకొట్టడం, కారు ఇరువైపులా ధ్వంసం కావడంతో ప్రత్యక్షసాక్షులు ఆందోళనకు గురై వెంటనే కారు వద్దకు చేరుకొని లోపలినుంచి ముగ్గురిని బయటకు తీశారు. ఎవరికి గాయాలు కానప్పటికీ కారు ధ్వంసం కావడం, ఇటీవల అక్కడే జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెంది పలువురు గాయపడటంతో పలువురు ఆందోళనకు గురయ్యారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అమ్మను కొలుస్తూ.. తన్మయత్వం పొందుతూ..

▸▸ ఏటా పెరుగుతున్న భవానీ మాలధారులు ▸▸ నిష్ఠ గరిష్టులుగా దుర్గామాతకు సేవలు



అయ్యప్ప, శివ మాలధారుల మాదిరిగానే దేవీశరన్నవ రాత్రి ఉత్సవాల్లో భవానీ మాల ధరించే స్వాముల సంఖ్య ప్రతీ యేటా పెరుగుతోంది. వయసుతో సంబంధం లేకుండా యువత చిన్నా,పెద్ద అం దరూ 'భవానీ' మాల ధరించేందుకు ఆసక్తి చూపుతున్నారు. అమ్మను కొలవడంలో ఉన్న ఆనందం మరెందులోను ఉండదని అంటున్నారు. మాల ధరించిన వెంటనే అమ్మ తమలో చేరుతుందనే భావనతో నిష్టగరిష్టులై దుర్గమ్మను కొలుస్తున్నారు. తెల్లవారుజామునే మేలుకొని ఉదయం, సాయంత్రం రెండు పూటలా స్నానమాచరించి పూజాధికాలు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక ప్రశాంతతలో రోజును గడుపుతున్నారు. సాత్విక ఆహారం తీసుకుంటూ భక్తి మాటలు మాట్లాడుతూ వింటూ మంచి మార్గంలో నడుస్తున్నారు. రోజంతా అమ్మవారి సేవలోనే గడుపుతున్నారు. భవానీ మాల ధరించి భక్తి సేవలో ముక్తి తోవ పట్టిన కొందరి స్వాముల మనోభావాలు వారి మాటల్లోనే..

- (ఆంధ్రజ్యోతి-నార్కట్‌పల్లి)

10 ఏళ్లుగా మాల ధరిస్తున్నా..



పదేళ్లుగా నేను భవానీ మాల ధరిస్తున్నా. నాతో పాటు మరికొంత మందిని మాల ధరించేలా ప్రోత్సహిచగా ప్రస్తుతం నాతో పాటు 100 మందికి చేరారు. 11 రోజుల పాటు సాత్వీక ఆహారం నిత్యం దేవీ పూజతో ఆధ్యాత్మిక తన్మయత్వాన్ని పొందుతున్నాం. మాల ధరించడమే గాకుండా నిష్ఠగా ఉంటున్నాం. నిష్ఠగా ఉండగలిగేతేనే మాల ధరించాలని గురుస్వామిగా సూచిస్తున్నా. మాలధారణ భక్తిభావమే కాకుండా నిజజీవితంలో క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని ఆచరణలో పెట్టేందుకు దోహదపడుతుంది. దీనికి తోడు మన జీవన విధానంలో ముడిపడి ఉన్న సంస్కృతి సంప్రదాయాలు హిందూత్వ భావజాలాలను మాల ధారణ తెలియపరుస్తుంది.

- వడ్డేపల్లి నాగరాజు, గురుస్వామి, నార్కట్‌పల్లి,

ఒత్తిడి నుంచి ప్రశాంతత కోసం



గతేడాది దేవీశరన్నవ రాత్రి ఉత్సవాల సమయంలో కంకణం కట్టుకుని దీక్షను పాటించా. నేననుకున్నది నెరవేరింది. దీంతో మొదటి సారిగా ఈ పర్యాయం భవానీ మాల ధరించా. పైగా నేను ఎంచుకున్న ఉన్నత విద్యాభ్యాసం కోర్సు కూడా చాలా ఒత్తిడితో కూడుకున్నదని దీంతో కనీసం ఓ పదిరోజులైనా భవాని మాల ధరిస్తే మస్తిష్కానికి కొంత ఒత్తిడి తగ్గుతుందని భావించా. పైగా మాల ధరించి అమ్మను సేవించడం ద్వారా అనుకూల ఫలితాల వచ్చాయి.

- దూదిమెట్ల నవీన్, నార్కట్‌పల్లి

అమ్మ కలలోకి కనిపించడంతో..



నాకు చిన్నప్పటి నుంచే భక్తిభావం ఆధ్యాత్మికత ఎక్కువ. ఎంబీఏ చేసే రోజుల్లో నా దగ్గరి స్నేహితుడు భవానీ మాల ధరించేవాడు. మాల ధరించకున్నా అతడితో కలిసి నేను కూడా దీక్ష నియమాలు పాటించేవాడిని. కొంతకాలంగా దుర్గామాత నాకు కలలో కన్పించింది. మాల ధరించమని అ మ్మ సంకేతంగా భావించాను. ఈపర్యాయం మొదటి సారిగా భవాని మాల ధరించాను. మాల ధరించిన రోజునుంచే నాలో ఒక తెలియని ఆధ్యాత్మిక అను భూతి ఏర్పడుతోంది. కొత్త శక్తి ఏదో నన్ను నడిపిస్తుందన్న ఆత్మస్థైర్యం కల్గింది. అమ్మశక్తి అలాంటిది.

- జెరిపోతుల భరత్‌గౌడ్, నార్కట్‌పల్లి

మనశ్శాంతిగా ఉంది



14 ఏళ్లుగా మాల ధరిస్తున్నా. నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు దేవీ నవ రాత్రి పూజల్లో దుర్గామాతను వేడుకున్నా. నా ఆరోగ్యం కుదుటపడింది. అప్పటి నుంచి ప్రతే యాటా భవాని మాలధరిస్తున్నా. మధ్యలో కరోనా స మయంలో భవానీ మాల వేయలేదు. దీంతో దుర్గామాత కలలోకి వచ్చి మా ల ధరించమని చెప్పింది. దీంతో అప్పటి నుంచీ మళ్లీ భవానీ మాల ధరిస్తున్నా. మాల వేయడంతో నాకు మనశ్శాంతిగా ఉంటుంది.

- బలగొల అనూష, నార్కట్‌పల్లి,

గుట్టలో నిత్య పూజల కోలాహలం



ఆలయంలో నిత్య కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు


యాదగిరిగుట్ట, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహ స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొపిన అర్చకులు నిత్యపూజలు సంప్రదాయరీతిలో నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభువులకు అభిషేకం, అర్చనలు, ప్రా కార మండపంలో హో మం, నిత్య కల్యాణోత్సవ పర్వాలు వైభవంగా చేపట్టారు. అలాగే పాతగుట్ట స్వామిఅమ్మవార్లకు నిత్య పూజలు ఘనంగా చేపట్టారు. శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారికి నిత్య పూజలు, రుద్రహవన పూజలు, శైవాగమరీతిలో జరిపారు. రాత్రి మహానివేదన, శయనోత్సవాలతో ఆలయ ద్వారబంధనం చేశారు. భక్తులు క్షేత్ర దర్శనానికి రాగా ప్రత్యేక, ధర్మదర్శన క్యూలైన్లు భక్తులతో ఉదయం నుంచి రాత్రి వరకు ఉభయ క్యూలైన్లు సాధారణంగా కనిపించాయి. ప్రత్యేక, ధర్మ దర్శనాలకు ఉదయం సాయంత్రం బ్రేక్ దర్శనం, మహానివేదన (ఆరగింపు) గంట సమయం కలుపుకొని సుమారు మూడు గంటల పాటు భక్తులు వేచి ఉన్నారు. ప్రధానాలయం, కల్యాణోత్సవం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, ప్రసాద విక్రయశాల వద్ద కూడా సాధారణ రద్దీ నెలకొంది. ఆలయ ఉత్తరదిశలో భక్తులు ఫోటోలకు పోటీ పడ్డారు. అదేవిధంగా భక్తులను కొండపైకి తరలించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 20,63,875 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఇన్‌చార్జి ఈవో గుగులోతు రవి నాయక్ తెలిపారు. కాగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం శివాలయంలో భువనేశ్వరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

లండన్‌లో వైభవంగా యాదగిరీశుడి కల్యాణం

లండన్ నగరం మిల్టన్ కిన్స్ ప్రాంతంలో యాదగిరీశుడి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ప్రథమంగా స్వామివారి కల్యాణం ఇక్కడ జరుపుకోవడం ఎంతో విశేషమని అర్చకులు వివరించారు. వేల్స్ కార్డిఫ్ నగరంలో కార్డి హిందూ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, ఆరాధన, బాల బోగము, అర్చన అనంతరం కల్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో యునైటెడ్ కింగ్ డమ్ తెలుగు అసోసియేషన్ (యూకేటీఏ) చైర్మన్ సత్య ప్రసాద్ కిల్లి, దేవస్థానం అనువంశిక ధర్మకర్త శ్రీ భాస్కరాయణీ నరసింహమూర్తి, డాక్టర్ వెలగపూడి బాపూజీ రావు, అన్నపూర్ణ శ్రీనివాస్, పుర ప్రముఖులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పిల్లలమర్రిలో టూరిస్టు గైడ్‌ను నియమించాలి

● రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకుడు ప్రొఫెసర్ అర్జునరావు



పిల్లలమర్రి శివాలయాలను పరిశీలిస్తున్న పురావస్తు శాఖ సంచాలకుడు అర్జున్‌రావు

సూర్యాపేటరూరల్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి) : చారిత్రాత్మకమైన పిల్లలమర్రి శివాలయాలలో పర్యాటకులకు ఆలయ చరిత్ర వివరించడానికి టూరిస్టు గైడ్‌ను నియమించాలని రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకుడు ప్రొఫెసర్ కుతాడి అర్జునరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం మునిసిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాలను సందర్శించారు. ఆలయ స్థితిగతులు పరిశీలించిన అనంతరం ఆలయాల అభివృద్ధి కోసం పురావస్తు శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులకు, పర్యాటకులకు ఆలయాల చరిత్ర తెలియజేసే విధంగా సైన్ బోర్డులు, వివరణాత్మక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఆలయ గోడలపై ఉన్న వైట్‌వాష్‌ను వెంటనే రసాయనిక శుద్ధి(కెమికల్ క్లీనింగ్) చేసి శిల్పకళ సంపదను, చరిత్రను భక్తులు, పర్యాటకులు చూడగలిగేలా చేయాలని తెలిపారు. ఆయన వెంట ఉప సంచాలకులు డాక్టర్ పి. నాగారాజు, నర్సింగ్‌నాయక్, చరిత్రకారులు డాక్టర్ షరీ ఫ్, రామకృష్ణ, కిషోర్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారులపై వాహనాల రద్దీ



బీబీనగర్ : గూడూరు టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ

చౌటుప్పల్ టౌన్, కేతేపల్లి, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): విద్యాసంస్థలకు దసరా పండగ సెలవులకు తోడు శని, ఆదివారాల వారాంతపు సెలవుల నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఆదివారం వాహనాల రద్దీ నెలకొంది. హైదరాబాద్ నుంచి ఆంధ్రతోపాటు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం ప్రాంతాలకు చెందిన ప్రజలు కార్లు, ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల్లో సొంత గ్రామాలకు పయ నమయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారి-65పై ఆదివారం దసరా పండుగ వాహనాలు బారులు తీరాయి. హైవే వెంట ఉన్న హోటళ్ల ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ఆదివారం చౌటుప్పల్ పట్టణంలో వారాంతపు సంత ఉండడంతో హైవే సర్వీస్ రోడ్లు చిరువ్యాపారుల దుకాణాలు వినియోగదారులతో నిండిపోయాయి. జాతీయరహదారిపై వెళ్తున్న వాహనాలకు అంతరాయం లేకుండా పోలీసులు అన్ని రకాల చర్యలు చేపట్టారు. ఏసీపీ పి.మధుసూదన్‌రెడ్డి, సీఐ మన్మథకుమార్ హైవేపై తిరుగుతూ వాహనాల పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

కొర్లపహాడ్ టోల్‌ప్లాజా వద్ద

నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్‌ప్లాజా వద్ద ఆదివారం వాహనాల రద్దీ నెలకొంది. హైదరాబాద్ నుంచి విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతి, కాకినాడ, గుంటూరు ప్రాంతాలతోపాటు తెలంగాణలోని ఖమ్మం, భద్రాచలం, కొత్తగూడెం, సూర్యాపేట, కోదాడ ప్రాంతాలకు చెందిన వారు కార్లు, ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల్లో స్వగ్రామాలకు తరలివెళ్తున్నారు. కొర్లపహాడ్ శివారులోని టోల్‌ప్లాజా వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. టోల్‌ప్లాజా నిర్వాహకులు విజయవాడ వైపునకు వెళ్లే వాహనదారులు టోల్ చెల్లింపులకు ఏర్పాట్లు చేశారు. టోల్‌ప్లాజాలోని 12 కౌంటర్లలో విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు 7, హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలకు 5 కౌంటర్లు ఏర్పాటు చేశారు. అయినా విజయవాడవైపు వెళ్లే కార్లు, ఆర్టీసీ, ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు అధికసంఖ్యలో వస్తుండడంతో పలుమార్లు టోల్‌ప్లాజా వద్ద ట్రాఫిక్ పెరిగింది. ఎన్‌హెచ్‌ఏఐ రక్షసిబ్బంది వాహనాల రాకపోకలు స్తంభించకుండా పర్యవేక్షించారు. మామూలు రోజుల్లోనే రద్దీగా ఉండే ఈ రహదారిపై విరామం లేకుండా వెళ్తున్న పండగ వాహనాలతో జాతీయ రహదారి వెంట మండలంలోని కొర్లపహాడ్, కేతేపల్లి, చీకటిగూడెం, ఉప్పలపహాడ్ గ్రామాల ప్రజలు, రైతులు, గొర్రెలు, మేకలు(జీవాలు) ఆయా గ్రామాల్లోని జంక్షన్‌ల వద్ద రోడ్డు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

గూడూరు టోల్‌ప్లాజా వద్ద మొదలైన పండుగ రద్దీ

బీబీనగర్ : యాదాద్రి భువనగిరిజిల్లా పరిధిలోని హైదరాబాద్- వరంగల్ జాతీయ రహదారిపై దసరా పండుగ రద్దీ మొదలైంది. ఈనెల 29, 30 తేదీలలో సద్దుల బతుకమ్మ వేడుకలతో పాటు దసరా పండుగ జరుపుకునేందుకు హైదరాబాద్‌లో స్థిరపడిన పల్లె వాసులంతా సొంత గ్రామాలకు పయనమయ్యారు. దీంతో హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్లే రోడ్డు మార్గంలో వాహనాల రద్దీ పెరిగింది. గూడూరు టోల్‌ప్లాజా వద్ద ఆదివారం సాయంత్రం నుంచి వాహనాలు బారులు తీరుతూ ముందుకుసాగుతున్నాయి. రాబోయే 3రోజుల్లో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని టోల్‌ప్లాజా సిబ్బంది తెలిపారు.

సంస్కృతి, సంప్రదాయాలకు విద్యార్థులు వారధిగా నిలవాలి



విజ్ఞాన్ యూనివర్సిటీలో బతుకమ్మ, దసరా సంబురాల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు పోటీ ప్రపంచంతో పోటీ పడుతూనే మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు వారధిలా నిలవాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ యెండ్లూరి వెంకట దాసేశ్వరరావు పిలుపునిచ్చారు. యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆదివారం బతుకమ్మ, ముందస్తు దసరా సంబురాలు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమానికి హాజరైన యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులకు సంప్రదాయాలపై గౌరవం పెంచాలనే ఉద్దేశంతో వర్సిటీలో అన్ని పండుగలు, ఇతర ప్రాముఖ్యత కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన యూనివర్సిటీ ఇన్‌టెరిమ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుబ్బారావు మాట్లాడుతూ మన సం'స్కృతి సంప్రదాయాలు ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు దాండియా, గర్బా, బతుకమ్మ, డ్యాన్స్‌లు, సంగీత వాయిద్యాలతో వర్సిటీ ప్రాంగణం హోరెత్తింది. ఈ కార్యక్రమాల్లో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిలిచిన రాకపోకలు

● రెండో రోజూ ఉధృతంగా ప్రవహించిన మూసీ



భూదాన్‌పోచంపల్లి : జూలూరు - రుద్రవెల్లి గ్రామాల మధ్య లోలెవల్ బ్రిడ్జిపె ప్రవహిస్తున్న మూసీ

యాదాద్రి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ పరవళ్లు తొక్కుతోంది. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. వారం రోజులుగా హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు వలిగొండ మండలం సంగెం-బొల్లెపల్లి, బీబీనగర్ మండలం రుద్రవెల్లి-జూలురు లోలెవల్ బ్రిడ్జీలపై మూడు నుంచి నాలుగు అడుగుల ఎత్తులో మూసీ పరవళ్లు తొక్కుతోంది. దీంతో మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలకు రాకపోకలు నిలిచిపోయాయి. వాహనాలు రాకుండా సంగెం, జూలూరు వద్ద బారికేడ్లను ఏర్పాటు చేశారు. జిల్లాలోని భువనగిరి, బీబీనగర్, వలిగొండ, చౌటుప్పల్ మండలాల్లోని పలు గ్రామాలు రాకపోకలు మూడు రోజులుగా నిలిచిపోయాయి. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించడంతో ప్రజలను జిల్లా యంత్రాంగం అప్రమత్తంచేసింది. వాగుల్లో నుంచి వెళ్లేందుకు సాహసం చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనాలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు.జిల్లాలో ఆదివారం 5.8మి.మీ.లవర్షపాతం నమోదైంది.

రాకపోకలకు అంతరాయం

భూదాన్‌పోచంపల్లి: యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలంలోని జూలూరు - బీబీనగర్ మండలం రుద్రవెల్లి గ్రామాల మధ్యన ఉన్న లోలెవల్ బ్రిడ్జీపై నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రెండు మండలాల ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

భూదాన్‌పోచంపల్లి నుంచి బీబీనగర్ వెళ్లేందుకు ప్రధాన రహదారి కావడంతో ఈ రహదారిపై రాకపోకలు లేకపోవడంతో బీబీనగర్, భువనగిరి వెళ్లాలంటే పెద్దరావులపల్లి, భట్టుగూడెం మీదుగా సుమారు 20కిలోమీటర్ల దూరభారం పెరిగింది. మూసీ వరదనీటి ఉధృతి వల్ల ఈరెండు మండలాల మధ్యన రాకపోకలు నిలిపివేశారు. మూసీ వరద 20ఏళ్ల క్రితం ఉవ్వెత్తున వచ్చిందని, ఇప్పుడు మళ్లీ అంత ఉధృతంగా ప్రవహిస్తోందని స్థానికులు తెలిపారు.


నిండిన బునాదిగాని చెరువు

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామపరిధిలో బునాదిగాని చెరువు నిండి ఆదివారం అలుగు పోస్తోంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు బునాదిగాని చెరువులో పూలు చల్లారు. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చేసిన ప్రయత్నం వల్లనే బునాదిగాని చెరువు నిండిందని సంతోషం వ్యక్తం చేశారు. సమీప ప్రాంతాల కంచెన్నపల్లి, పుల్లిగిల్ల, రెడ్డరేపాక కాల్వలకు ప్రాంత రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు.

26 గేట్ల ద్వారా కొనసాగుతున్న సాగర్ నీటి విడుదల

నాగార్జునసాగర్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): సాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద పోటెత్తింది. ఈ నీటి సంవత్సరంలో 5,88,824 క్యూసెక్కుల వరద రావడం ఇదే మొదటిసారి. దీంతో సాగర్ 26 క్రస్ట్ గేట్ల ద్వారా ఆదివారం కూడా నీటి విడుదల కొనసాగింది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.0450టీఎంసీలు) కాగా, ఆదివారం సాయంత్రం 585.80 అడుగులు (299. 7430టీఎంసీలు)గా ఉంది. సాగర్ నుంచి కుడికాల్వ ద్వారా 8,529 క్యూసెక్కుల నీటిని, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 33,211 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,200 క్యూసెక్కులు, 26 క్రస్ట్ గేట్లలో 24 గేట్లను 15 అడుగుల మేరకు, 2 క్రస్ట్ గేట్లను 20 అడుగుల మేరకు ఎత్తి 5,45,884 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 5,88,824 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా, ఎగువ నుంచి 5,88,824 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతోంది. ఎడమ, వరద కాల్వకు నీటి విడుదలను నిలిపివేశారు.

18 గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల



చింతలపాలెం: పులిచింతల ప్రాజెక్టు 18 గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేయడంతో ఏపీ, తెలంగాణ సరిహద్దులు రోడ్డు మార్గంపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రం చింతలపాలెం మండలం నుంచి ఏపీ, తెలంగాణకు రాకపోకలకు అంతరాయం కలిగింది. సాయంత్రం 5 గంటల వరకు ప్రాజెక్టు పూర్తినీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటినిల్వ 37.9987 టీఎంసీలు ఉండగా, పూర్తి నీటి మట్టం 175 అడుగులు కాగా, ప్రస్తుతం 169.749 అడుగులు కాగా, ప్రస్తుతం 169.749 అడుగులుగా నమోదైంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 6,52,529 క్యూసెక్కులు నమోదు కాగా, అవుట్‌ఫ్లో 6,08,816 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

మూసీలో అదే ఉధృతి

బీబీనగర్: యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో మూసీ పరవళ్లు తొక్కుతోంది. బీబీనగర్- పోచంపల్లి మార్గంలోని రుద్రవెల్లి -జూలూరు మధ్య లో లెవల్ బ్రిడ్జి పై నుంచి వరద ప్రవాహం కొనసాగుతుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మూసీ ఆయకట్టు గ్రామాలకు చెందిన వారంతా ఇతరత్ర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారు సద్దుల బతుకమ్మ దస రా పండుగకు ఊర్లకు చేరుకునేందుకు రాకపోకల పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరో రెండు రోజుల పాటు మూసీకి వరద ప్రవాహం ఉండే అవకాశ ముందని అధికారులు తెలిపారు.

దివ్యాంగులకు చేయూతనిస్తున్న కేంద్రప్రభుత్వం

చిట్యాల, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం దివ్యాంగులకు పలు రకాలుగా చేయూతనందిస్తుందని బీజేపీ చిట్యాల పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్ తెలిపారు. చిట్యాలలో ఆదివారం దివ్యాంగులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మనిర్భర్ కార్యక్రమంతో భారతదేశం అన్ని రంగాల్లో స్వయంసమృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చికిలంమెట్ల అశోక్, కన్నెబోయిన మహలింగం, పల్లె వెంకన్న, బొడిగె అశోక్, బెల్లి నరేష్, రామకృష్ణ, మురళి పాల్గొన్నారు.

ఈ పంచాయతీ కంప్యూటర్ల ఆపరేటర్ల గౌరవ అధ్యక్షుడిగా మహేష్



కనగల్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఈపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్‌నూతన రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా కొనగాల మహేష్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కంప్యూటర్ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థి, యువజన సమస్యలపై పోరాటం

నల్లగొండరూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు ఖమ్మంపాటి శంకర్, మల్లం మహేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీ కళాశాల మైదానంలో ఆదివారం భగత్‌సింగ్ జయంతి సందర్భంగా కేక్‌కట్ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు నలపరాజు సైదులు, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల నరేష్, నాయకులు కిరణ్, రాజేష్ పాల్గొన్నారు.

లీగల్ మెట్రాలజీ కార్యాలయం మార్పు

నల్లగొండటౌన్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): జిల్లా లీగల్ మెట్రాలజీ శాఖలోని సహాయ నియంత్రకులు, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి, ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాంనగర్ సమీపంలో నూతనంగా నిర్మించిన భవనంలోకి మార్చినట్లు ఆ శాఖ ఇన్‌స్పెక్టర్ వి. శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వ్యాపారులు కార్యాలయ మార్పును గమనించాలని ఆయన కోరారు.

మద్యం టెండర్లలో 25శాతం అమలుచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు నకిరేకంటి కాశయ్యగౌడ్

నల్లగొండరూరల్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మద్యం టెండర్లలో గౌడ కులస్థులకు 25శాతం అమలుచేయాలని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు నకిరేకంటి కాశయ్యగౌడ్ డిమాండ్ చేశారు. గౌడ సంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మద్యం టెండర్లలో 15శాతం ఇచ్చారని, కాంగ్రెస్ ఎన్నికల హామీల ముందు మద్యం టెండర్లలో గౌడ కులస్థులకు 25శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. టెండర్లు విడుదల చేసేవరకు జీవోను సవరించి 25శాతం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా గీత కార్మికులు ఇచ్చిన హామీలను, సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు నార్సింగ్ వెంకటేషంగౌడ్, నిమ్మల పిచ్చయ్య గౌడ్, బండారు గోవర్ధన్‌గౌడ్, శంకర్‌గౌడ్, యాదయ్యగౌడ్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం నల్లగొండ తాలుకా అధ్యక్షుడిగా సత్యం



ప్రమాణం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

నల్లగొండకల్చరల్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నల్లగొండ తాలూకా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మూడోసారి గజవెల్లి సత్యం, యాద వాసుదేవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో ఆదివారం జరిగిన నల్లగొండ తాలూకా సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు జి.వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జెల్లా పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మూడోసారి గజవెల్లి సత్యం, యాద వాసుదేవ్, కోశాధికారిగా జెల్లా పుల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు గోవింద్ సుధాకర్, ఉపాధ్యక్షులు ఎం.శేషారెడ్డి, శ్రీవిద్య, జాయింట్ కార్యదర్శి తాండూరు రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా వి.చంద్రమౌళి, వి.భిక్షం ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా కోట్ల రామలింగం, పరిశీలకులుగా ఎస్. ఆంజనేయులు, కృష్ణయ్య వ్యవహరించారు. ఈ సమావేశంలో 150 మంది పెన్షనర్లు పాల్గొన్నారు.

శాలిగౌరారంలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



శాలిగౌరారంలోని విజ్ఞానజ్యోతి హైస్కూల్‌లో ఆత్మీయ సమ్మేళనం

శాలిగౌరారం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలకేంద్రంలోని విజ్ఞానజ్యోతి హైస్కూల్‌లో 2002-03 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. శాలిగౌరారంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా గురువులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడి చాలా రోజుల తర్వాత వారు కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని చిన్ననాటి మనోభావాలను, జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం గురువులను ఘనంగా శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బుడిగ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు కొయ్యడ శివశంకర్, పడాల అంజయ్య, కొడవకంటి సుబ్రమణ్యశర్మ, మద్ది శశిధర్‌రెడ్డి, ఆకుల కృష్ణ చెవుగోని సత్యనారాయణ, యేశబోయిన అంబయ్య, వేముల సోమయ్య, పులిజాల శ్రీనివాసరావు, ఖాజా మోహినుద్దీన్, గంట శోభ, అరుణ, పూర్వవిద్యార్థులు కల్లూరి పరమేష్, నర్సింహ, మల్లికార్జున్, శివప్రసాద్, నాగరాజు, నాగరాజు పాల్గొన్నారు.

వినియోగదారుల మన్నన పొందాలి

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



కార్నివాల్ ఫుడ్‌కోర్ట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

చిట్యాల రూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): వినియోగదారుల అభిరుచి మేరకు ఆహారాన్ని అందించి వారి మన్ననలు పొందాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులో జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన కార్నివాల్ ఫుడ్‌కోర్ట్‌ను, అందులోని ఉత్సవం రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆదివారం ప్రారంభించారు. జ్యోతిప్రజ్వలన చేసి ఫుట్‌కోర్టులోని స్టాల్స్‌ను పరిశీలించారు. చిన్నారులు, పెద్దలు మెచ్చేలా సకల సదుపాయాలను కల్పించి కార్నివాల్‌ను ఏర్పాటు చేసిన యాజమాన్యాన్ని మంత్రి, ఎమ్మెల్యే అభినందించారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, గంగ సతీష్‌రెడ్డి, బొబ్బల నర్సిరెడ్డి, గంగం ఇంద్రసేనారెడ్డి, సునీల్‌కుమార్ రవీంద్రన్, తడసిన రంజిత్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల అభ్యున్నతికి పాటుపడాలి

చిట్యాలరూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సంఘం డైరెక్టర్‌గా ఎన్నికైన చిట్యాల మండలం వనిపాకలకు చెందిన కర్నాటి జయశ్రీని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందించారు. శనివారం జరిగిన ఎన్నికల్లో జయశ్రీ గెలుపొందగా ఆదివారం చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులో జరిగిన కార్యక్రమానికి వచ్చిన మంత్రి, ఎమ్మెల్యేలను ఆమె మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆమెకు మంత్రి, ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘం, పాల ఉత్పత్తిదారుల సంక్షేమం కృషి చేయాలని సూచించారు.

మహిళల హక్కుల కోసం ఉద్యమించాలి

కట్టంగూరు, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): శ్రామిక మహిళలు తమ హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ ఎస్వీ రమ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన శ్రామిక మహిళ జిల్లా సదస్సుకు ఆమె హాజరై మాట్లాడారు. సమాజంలో సంపద సృష్టిలో శ్రామిక మహిళలు గణనీయమైన పాత్ర నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు మహిళల శ్రమను గుర్తించడంలో వారికి పనికి తగిన వేతన ఇవ్వడంలో వివక్షత చూపుతున్నాయన్నారు. కేంద్రప్రభుత్వంతో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మిక హక్కులను కాలరాసిందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన కార్మికులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, నాయకులు ఎం. ప్రమీల, ఎండీ సలీం, చింతపల్లి బయ్యన్న, పెంజర్ల సైదులు, రవీందర్, లకపాక రాజు, వెంకటమ్మ, సులోచన, జానకమ్మ, నాగమణి, చంద్రమ్మ పాల్గొన్నారు.

మహాచండీదేవిగా అమ్మవారి దర్శనం



నల్లగొండలో అమ్మవారికి పూజలు చేస్తున్న మాజీ మంత్రి జగదీ‌ష్‌రెడ్డి

నల్లగొండ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజైన ఆదివారం అమ్మవారు శ్రీమహాచండీదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. పట్టణంలో పలు మండపాల్లో అర్చకులు అమ్మవారిని ఎరుపు, మెరూన్ వస్త్రం, మల్లెపూలు, సన్నజాజీ పూలతో అలంకరించి, లడ్డూ ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. మునిసిపల్ మాజీ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, జివి.యాదవ్‌లు రామగిరి కనకదుర్గ దేవాలయం, వాల్మీకి బస్తీ, పాతబస్తీ, హనుమాన్‌నగర్, శ్రీనగర్ కాలనీ, రాక్‌హిల్స్‌కాలనీ, వీటీ కాలనీ, పద్మానగర్ కాలనీ, బొట్టుగూడ, ప్రకాశంబజార్ తదితర ప్రాంతాల్లో మండపాల్లో జరిగిన పూజ కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు.

● నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లిలోని వాసవీ భవన్‌లో నవ దుర్గా హోమం నిర్వహించారు. 12 మంది దంపతులు హోమ గుండం వద్ద యజ్ఞదీక్షతో కూర్చున్నారు.

● చిట్యాలరూరల్ :మండలంలోని నేరడలో శ్రీమహమ్మాయి శాంబవిదేవి ఆలయంలో శ్రీమహాచండీదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రాతఃకాల అభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. మండలంలోని పెద్దకాపర్తిలో ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గ అమ్మవారిప్రతిమవద్ద ఎమ్మెల్యే వేముల వీరేశం పూజలు చేశారు.

● కనగల్ : మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆలయంలో దేవినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు మహాచండిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారికి విశేష అలంకరణ చేసి నిజఅభిషేకాలు, అష్టోత్తర కుంకుమ పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అమ్మవారి ఆశీస్సులను తీర్థ ప్రసాదాలను అందజేశారు.



నల్లగొండలో అభిషేకం నిర్వహిస్తున్న స్వాములు



కట్టంగూరులో పూజలు చేస్తున్న భక్తులు

ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలి : జగదీష్‌రెడ్డి



మందడి సైదిరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

నల్లగొండ, రామగిరి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంట్లో విశ్రాంతి పొందుతున్న నల్లగొండ మునిసిపల్ మాజీ ఛైర్మన్ మందడి సైదిరెడ్డిని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి ఆదివారం ఆయన నివాస గృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా సైదిరెడ్డిని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూనే ఆరోగ్యంపై కూడా ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుంటూ అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆరోగ్యం విషయంలో ఏ మాత్రం నెమరుపాటు ఉండరాదని అన్నారు. మంత్రి వెంట మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్, నాయకులు పెద్ది శ్రీనివాస్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జునరెడ్డి, మాజీ కౌన్సిలర్ మారగోని గణేష్, బొజ్జ వెంకన్న, ఊట్కూరు సందీప్, కారింగు జానయ్య, దొడ్డి రమేష్, గాదే వివేక్‌రెడ్డి ఉన్నారు.

బీసీ రిజర్వేషన్లకు సీపీఐ మద్దతు

చిట్యాల, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): స్థానికసంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోకు సీపీఐ సంపూర్ణ మద్దతిస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి తెలిపారు. జాతీయ కార్యదర్శిగా ఎన్నికై శనివారం చిట్యాలకు తొలిసారిగా విచ్చేసిన ఆయన్ను స్థానిక సీపీఐ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని కట్టడి చేయడమే వామపక్షపార్టీల లక్ష్యమన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్ ఫార్మా కంపెనీలకు అనుగుణంగా, రైతులకు వ్యతిరేకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయకార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్, మండల కార్యదర్శి ఎండీ అక్బర్, మునుకుంట్ల నాగయ్య, బొడిగె సైదులు, జిల్లా సత్యం, షరీఫ్, జిల్లా యాదయ్య పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కనగల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కల్లు గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, లేనిచో మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండ వెంకన్న, చెవుగాని సీతారాములు హెచ్చరించారు. కనగల్‌లో ఆదివారం నిర్వహించిన సంఘ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయటంలో పూర్తిగా విఫలమైందన్నారు. అనంతరం సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు.

సర్పంచ్, ఎంపీటీసీ రిజర్వేషన్లు ఖరారు

నల్లగొండరూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల, మండల ప్రాదేశిక, జిల్లా పరిషత్ స్థానాలకు లెక్క తేలడంతో ఎస్టీ, ఎస్సీ, బీసీ రిజర్వేషన్ల జనాభా ప్రాతిపదికన, జిల్లా అధికారులు ఎట్టకేలకు రిజర్వేషన్ ఖరారు చేశారు. ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేయడంతో వారి స్థానాలు 2019తో పోలిస్తే భారీగా బీసీ స్థానాలు పెరిగాయి.

నల్లగొండ మండలం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల రిజర్వేషన్లను ప్రకటించడం జరిగింది. గతేడాది నల్లగొండ జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎస్సీ జనరల్ కాగా, ప్రస్తుతం జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు బీసీ మహిళకు కే టాయించారు. అదే విధంగా నల్లగొండ మండలంలోని 31 గ్రామ పం చాయితీలకు సర్పంచ్ స్థానాలకుగాను ఎస్సీ - 8 స్థానాలకు కేటాయించగా అందులో ఎస్సీ జనరల్ - 4, ఎస్సీ మహిళ- 4 స్థానాలు, బీసీ-13 స్థానాలకు కేటాయించగా అందులో బీసీ జనరల్ - 7, మహిళా -6 స్థా నాలు. జనరల్ - 10 స్థానాలకు, జనరల్ - 5, జనరల్ మహిళా - 5 స్థానాలను కేటాయించారు.

అన్నారెడ్డిగూడెం, దొనకల్, గుండ్లపల్లి, కంచనపల్లి, ఖాజీరామారం, పెద్ద సూరారం, రెడ్డి కాలనీ, వెలుగుపల్లి ఎస్సీ స్థానాలు కేటాయించారు. అనంతారం, అన్నెపర్తి, అప్పాజిపేట, బుద్దారం, దండెంపల్లి, జికే అన్నారం, కె కొండారం, ఖుదావానిపూర్, కొత్తపల్లి, యం దుప్పలపల్లి, ముషంపల్లి, రసూల్‌పుర్, తొరగల్ లను బీసీ స్థానాలు కేటాయించారు. చందనపల్లి, చెన్నుగూడెం, చిన్నసూరారం, దీపకుంట, జి చెన్నారం, యం దొమలపల్లి, నర్సింగ్‌బట్ల, పాతూరు, రాములబండ, రంగారెడ్డినగర్ గామాలను జనరల్ స్థానాలకు కేటాయించారు.

నార్కట్‌పల్లి మండలంలో

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి మండల పరిధిలోని 29 గ్రామాల సర్పంచ్ స్థానాలు, 15 ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. అక్కెనపల్లి, ఏపీలింగోటం (జనరల్ మహిళ) అమ్మనబోలు, బీ.వెల్లెంల, చెర్వుగట్టు, జువ్విగూడెం (ఎస్‌సీ జనరల్) అవురవాణి, చిన్ననారాయణపురం, మాండ్ర, నక్కలపల్లి, శేరుబావిగూడెం, తిర్మలగిరి జీపీలు (జనరల్), బాజకుంట, చిప్పలపల్లి, దాసరిగూడెం, గోపలాయపల్లి, నార్కట్‌పల్లి జీపీలు (బీసీ జనరల్), బెండల్‌పహాడ్, శాపల్లి, తొండ్లాయి జీపీలు (ఎస్సీ మహిళ), చిన్నతుమ్మలగూడెం, కొండపాకగూడెం, ఎం.ఎడవల్లి, నెమ్మాని, పల్లెపహాడ్, పోతినేనిపల్లి, ఎల్లారెడ్డిగూడెం జీపీలు (బీసీ మహిళ), చౌడంపల్లి, ఎనుగులదొరి జీపీలు (జనరల్ మహిళకు) రిజర్వ్ అయ్యాయి.

ఎంపీటీసీ స్థానాలు: అమ్మనబోలు, నెమ్మాని, నార్కట్‌పల్లి-3 స్థానాలు (బీసీ మహిళ), పల్లెపహాడ్, అక్కెనపల్లి, నార్కట్‌పల్లి-1 (జనరల్), నక్కలపల్లి, నార్కట్‌పల్లి-2, బీ.వెల్లెంల స్థానాలు (జనరల్ మహిళ), ఎల్లారెడ్డిగూడెం (ఎస్సీ మహిళ), తొండ్లాయి, ఏపీలింగోటం, చెర్వుగట్టు (బీసీ జనరల్), చిన్నతుమ్మలగూడెం, అవురవాణి (ఎస్‌సీ జనరల్) కేటగిరీకు రిజర్వ్ చేశారు.

మర్రిగూడ మండలంలో ఇలా....

మర్రిగూడ: మర్రిగూడ మండలంలో 10 ఎంపీటీసీలు, ఒక జడ్పీటీసీ, ఒక ఎంపీపీ, 18 గ్రామపంచాయతీ సర్పంచుల స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. పది ఎంపీటీసీలకు గాను మర్రిగూడ జనరల్ మహిళ, ఖుదాభక్షపల్లి ఎస్టీ జనరల్, రాంరెడ్డిపల్లి ఎస్సీ జనరల్, సరంపేట ఎస్సీ మహిళ, ఎరుగండ్లపల్లి బీసీ జనరల్, తిరుగండ్లపల్లి బీసీ జనరల్, వట్టిపల్లి బీసీ మహిళ, లెంకలపల్లి బీసీ మహిళ, శివన్నగూడ జనరల్, దామరబీమనపల్లి జనరల్, మర్రిగూడ జడ్పీటీసీ బీసీ మహిళ, మర్రిగూడ ఎంపీపీ బీసీ మహిళ రిజర్వేషన్లను ఖరారు చేశారు. 18 గ్రామ పంచాయతీలకు సర్పంచుల రిజర్వేషన్లు కమ్మగూడ ఎస్టీ మహిళ, కొండూరు ఎస్టీ జనరల్, దామర బీమనపల్లి ఎస్సీ జనరల్, రాంరెడ్డిపల్లి ఎస్సీ మహిళ, ఖుదాభక్షపల్లి బీసీ మహిళ, తిరుగండ్లపల్లి బీసీ మహిళ, వట్టిపల్లి బీసీ మహిళ, వెంకేపల్లి బీసీ మహిళ, మేటిచందాపురం బీసీ జనరల్, రాజాపేట తండా, శివన్నగూడ, సరంపేట బీసీ జనరల్, మర్రిగూడ, లెంకలపల్లి జనరల్ మహిళ, యరగండ్లపల్లి, అజిలాపురం, కొట్టాల జనరల్ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రిజర్వేషన్ల జాబితాను మండల పరిషత్ అధికారులు విడుదల చేశారు.

కట్టంగూరు మండలంలో...

కట్టంగూరు మండల ఎంపీటీసీ, సర్పంచ్‌ల రిజర్వేషన్‌లు ఖరారయ్యాయి. సర్పంచ్ రిజర్వేషన్ల వివరాలు జీపీల వారీగా అయిటిపాముల బీసీ జనరల్, బాస్కర్లబాయి జనరల్ మహిళ, బొల్లేపల్లి బీసీ జనరల్, చెర్వుఅన్నారం ఎస్సీ జనరల్, దుగినవెల్లి జనరల్, ఈదులూరు బీసీ మహిళ, ఎరసానిగూడెం బీసీ జనరల్, గార్లబాయిగూడెం జనరల్, ఇస్మాయిల్‌పల్లి జనరల్ మహిళ, కలిమెర ఎస్సీ మహిళ, కట్టంగూరు జనరల్ మహిళ, కురుమర్తి ఎస్సీ మహిళ, మల్లారం బీసీ మహిళ, మునుకుంట్ల ఎస్సీ జనరల్, ముత్యాలమ్మగూడెం జనరల్ మహిళ, నల్లగుంటబోలు జనరల్, నారేగూడెం జనరల్, పామనగుండ్ల బీసీ మహిళ, పందెనపల్లి బీసీ జనరల్, పరడ బీసీ జనరల్, పిట్టంపల్లి బీసీ మహిళ, రామచంద్రాపురం ఎస్సీ జనరల్‌గా ఖరారు అయినట్లు తెలిసింది.

ఎంపీటీసీల రిజర్వేషన్లు వివరాలు..

మండలంలో మొత్తం 13 స్థానాలకు గాను కట్టంగూరు- 1 జనరల్ మహిళ, కట్టంగూరు -2 బీసీ మహిళ, దుగినవెల్లి జనరల్, అయిటిపాముల-1 జనరల్, అయిటిపాముల -2 ఎస్సీ జనరల్, ఈదూలురు బీసీ జనరల్, మునుకుంట్ల ఎస్సీ మహిళ, పరడ బీసీ మహిళ, బొల్లేపల్లి బీసీ మహిళ, కురుమర్తి ఎస్సీ జనరల్, చెర్వుఅన్నారం బీసీ జనరల్, నారేగూడెం బీసీ జనరల్, పిట్టంపల్లి జనరల్ మహిళ రిజర్వేషన్లు ఖరారయ్యాయి.

కేతేపల్లిలో రిజర్వేషన్లు ఖరారు...

కేతేపల్లి: మండలంలోని 11ఎంపీటీసీ స్థానాలు, 16గ్రామ పంచాయితీలు, 160వార్డులకు ఖరారు చేసిన రిజర్వేషన్లను అధికారులు ప్రకటించారు. మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలు, 16 సర్పంచ్, 160వార్డులకు రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. 11 ఎంపీటీసీ స్థానాల్లో 4 బీసీలకు, 4 ఎస్సీలకు కేటాయించగా మిగిలిన 3 స్థానాలు జనరల్ స్థానాలుగా ఉన్నాయి. వీటిల్లో చెరుకుపల్లి, కొత్తపేట, కాసనగోడు బీసీ జనరల్, భీమారం ఎంపీటీసీ బీసీ మహిళకు రిజర్వు చేశారు. అలాగే తుంగతుర్తి, గుడివాడ స్థానం ఎస్సీ జనరల్, ఇనుపాముల, కొప్పోలు స్థానాలు ఎస్సీ మహిళలకు రిజర్వు చేశారు. ఇక కొర్లపహాడ్, కేతేపల్లి-1 ఎంపీటీసీ స్థానాలు జనరల్‌గానూ కొండకిందిగూడెం, చీకటిగూడెం, కేతేపల్లిలో కొంత భాగంతో కూడిన కేతేపల్లి-2 స్థానం జనరల్ మహిళకు కేటాయించారు.

సర్పంచ్‌ల రిజర్వేషన్లు ఇలా...: మండలంలోని 16 సర్పంచ్ స్థానాలకు గాను బీసీలకు 7, ఎస్సీలకు 4 కేటాయించగా 5 స్థానాలు జనరల్‌గా ఉన్నాయి. కాసనగోడు, ఉప్పలపహాడ్, కొర్లపహాడ్, కొండకిందిగూడెం గ్రామాలు బీసీ జనరల్, భీమారం, గుడివాడ, చెరుకుపల్లి గ్రామాలు బీసీ మహిళలకు కేటాయించారు. అలాగేతుంగతుర్తి, ఇనుపాముల గ్రామాలు ఎస్సీ జనరల్, బొప్పారం కొత్తపేట గ్రామాలు ఎస్సీ మహిళలకు రిజర్వు చేశారు. కేతేపల్లితో పాటు బండపాలెం, కొప్పోలు గ్రామాలు జనరల్ స్థానాలుగా ఉండగా చీకటిగూడెం, ఇప్పలగూడెం గ్రామ పంచాయితీలు జనరల్ మహిళలకు కేటాయించారు.

వార్డుల రిజర్వేషన్లు: మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో 160 వార్డులు ఉన్నాయి. వీటిల్లో 62 వార్డులు బీసీ జనరల్‌కు, 7 బీసీ బీసీ మహిళలకు రిజర్వు చేశారు. అలాగే 42 వార్డులను ఎస్సీ జనరల్‌గా ఉండగా 5 వార్డులను ఎస్సీ మహిళలకు కేటాయించారు. 39వార్డులు జనరల్‌గా ఉండగా 4వార్డులను జనరల్ మహిళలకు రిజర్వు చేశారు.

సర్పంచ్ రిజర్వేషన్లలో చిత్రవిచిత్రాలు

(5వ పేజీ తరువాయి)

రాజకీయ ప్రమేయముందనే ఆరోపణలు వచ్చాయి. వీటిని తిరిగి పరిశీలించాలని కోరుతున్నారు. వార్డు సభ్యుల రిజర్వేషన్లకు పంచాయతీ యూనిట్‌గా రిజర్వేషన్లు ఖరారుచేయాల్సి ఉండగా, ఆ ప్రామాణికంగా రిజర్వేషన్లు ఖరారు చేస్తే ఎస్సీలకు ఖచ్చితంగా వార్డు స్థానాలు దక్కేవని ఈ కేటాయింపులపై ఆరోపణలు చేస్తున్నవారు వాదిస్తున్నారు. గజలాపురంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఈ పంచాయతీ సర్పంచ్ పదవిని ఎస్టీకి రిజర్వ్ చేయగా, ఒక్కరంటే ఒక్కరే ఉండగా, ఏకగ్రీవమయ్యే పరిస్థితి నెలకొంది. రెండు వార్డులు సైతం ఎస్టీలకు కేటాయించడంతో ఆ వార్డులకు పోటీచేసే వారే లేని పరిస్థితి ఉంది. ఈ పంచాయతీలోనూ ఎస్సీ జనాభా ఉన్నా, ఒక్క వార్డు కూడా కేటాయించపోవడం విమర్శలకు తావిస్తోంది.

ఒకటి, రెండు కుటుంబాలున్న వారికి లక్కీఛాన్స్

అసలు ఓటర్లే లేని రిజర్వేషన్లు కొన్ని పంచాయతీల్లో కేటాయిస్తే, మరికొన్ని పంచాయతీల్లో ఒకటి, రెండు ఓటర్లున్న వారు, ఒకటి, రెండు కుటుంబాలున్నవారికి పోటీ ఛాన్స్ దక్కడంతో వారికి సర్పంచ్ కిరీటం దక్కనుంది. దేవరకొండ మండలం వెంకటతండా పంచాయతీలో మూడు బీసీ కుటుంబాలు, దుబ్బతండాలో రెండు బీసీ కుటుంబాలు ఉన్నాయి. ఈ రెండు తండాలు బీసీలకు రిజర్వ్ అవడంతో ఆ కుటుంబాలకు సర్పంచ్ కిరీటం దక్కనుంది. చందంపేట మండలం గుంటిపల్లిలో ఒకే ఒక బీసీ కుటుంబం ఉండగా, ఈ పంచాయతీ సర్పంచ్ పదవి బీసీలకు రిజర్వ్ అయింది. అడవిదేవులపల్లి మండలం గోన్యతండ, జిలకర్రకుంట తండాలు బీసీలకు రిజర్వ్ కాగా, ఇక్కడ ఒక్కో బీసీ కుటుంబం మాత్రమే ఉంది. ముదిమాణిక్యం గ్రామపంచాయతీ ఎస్టీకి రిజర్వ్ కాగా, ఇక్కడ సైతం ఒక్క కుటుంబమే ఉండడంతో వారికి మాత్రమే పదవి దక్కనుంది. మిర్యాలగూడ మండలం జాలుబాయి తండాను బీసీలకు రిజర్వ్ చేయగా, ఇక్కడ నలుగురు ఓటర్లే బీసీలుగా ఉన్నారు. వారిలో ఒకరికి సర్పంచ్ అవకాశం దక్కనుంది.

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	585.80 (299.7430)	5,88,824	5,88,824
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	641.60 (3.59)	20,936.38	11,231.31
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	169.749 (37.9987)	6,52,529	6,08,816

చికెన్ ధరలు | లైవ్ : రూ.130 | డ్రెస్ : రూ.190 | స్కిన్‌లెస్ : రూ.210



సర్పంచ్ రిజర్వేషన్లలో చిత్ర విచిత్రాలు

గ్రామపంచాయతీ సర్పంచ్ పదవుల రిజర్వేషన్లలో పలు విచిత్రాలు నెలకొన్నాయి. 2018 రిజర్వేషన్లను పరిగణనలోకి తీసుకొని రొటేషన్ పద్ధతి అవలంబించడంతో పాటు, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు 2011 జనాభా లెక్కలు, బీసీ రిజర్వేషన్లకు 2024 తెలంగాణ సామాజిక ఆర్థిక సర్వేను (కులగణన) ప్రామాణికంగా తీసుకున్నారు. దీంతో పలు పంచాయతీల్లో సర్పంచ్ పదవులకు ప్రకటించిన రిజర్వేషన్లకు ఆ వర్గానికి చెందిన ఓటర్లే లేని పరిస్థితి ఉంది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)



ఒక్క ఓటు లేకున్నా రిజర్వేషన్

దామరచర్ల మండలంలోని 11 గ్రామపంచాయతీలు బీసీలకు రిజర్వ్ కాగా, వాటిల్లో ఏడింటిలో ఒక్క బీసీ ఓటరూ లేక పోవడంతో ఇక్కడ సర్పంచ్ ఎన్నిక జరిగే పరిస్థితి లేకుండా పోయింది. ఇవన్నీ తండాలే. తూర్పుతండా, జైత్రాంతండా, నూనావత్‌తండా, బాండావత్‌తండా, గోన్యతండా, మాన్‌తండా, బాలాజీనగర్ గ్రామపంచాయతీలు బీసీలకు రిజర్వ్ కాగా, ఇక్కడ ఆ సామాజిక వర్గానికి చెందిన వారు లేదు. అదేవిధంగా అడవిదేవులపల్లి మండలంలోనూ బీసీకి కేటాయించిన చంప్లతండా పంచాయతీలో ఒక్క బీసీ ఓటరు కూడా లేరు.

- రొటేషన్ పాటించడంతో జనాభాలేని వారికీ రిజర్వేషన్ల కేటాయింపులు
- ఒకే ఓటున్న వారికీ దక్కిన అవకాశం
- ఒకటి, రెండు కుటుంబాలున్న వారికీ వరించనున్న కిరీటం

జిల్లాలోని కొన్ని పంచాయతీల్లో రిజర్వేషన్‌కు సంబంధించి ఒక్క కుటుంబమే ఉండగా, ఆ కుటుంబంలోని వారికి సర్పంచ్ పదవి ఏకగ్రీవమయ్యే అవకాశం ఉంది. మరికొన్ని పంచాయతీల్లో పరిమితంగా రెండు, మూడు కుటుంబాలు మాత్రమే ఆ రిజర్వేషన్ వర్తించే వారు ఉండగా, వారికి అంతగా పోటీ అవసరం లేకుండా సర్పంచ్ పదవి పొందే అవకాశం కనిపిస్తోంది. గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చిన క్రమంలో వందశాతం ఎస్టీ జనాభా ఉన్న పంచాయతీలను ఎస్టీలకే కేటాయించగా, ఒకటో, రెండో కుటుంబాలున్న పంచాయతీలను నాన్ ఎస్టీ పంచాయతీలుగా 2018లోనే నోటిపై చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. జిల్లాలో ఇలాంటి తండాలు ఎక్కువగా ఉండగా, ఒకటి, స్వల్ప సంఖ్యలో చిన్న గ్రామపంచాయతీల్లోనూ ఈ పరిస్థితి ఉంది. కొన్ని వార్డుల్లోనూ అదే విధంగా ఉండగా, పారదర్శకంగా కేటాయింపులు చేయలేదనేందుకు ఇది నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

● మాడుగులపల్లి మండలంలో విచిత్ర పరిస్థితి

మాడుగులపల్లి మండలంలోని అభంగాపురం పంచాయతీ సర్పంచ్ పదవి ఎస్టీకి రిజర్వ్ చేయగా, ఆ గ్రామంలో ఒక్క ఎస్టీ ఓటరూ లేకపోవడం గమనార్హం. వార్డుల్లోనూ నాలుగు ఎస్టీలకు రిజర్వ్ చేశారు. గ్రామంలో అధిక జనాభా ఉన్న ఎస్సీలకు ఒక్క వార్డు కేటాయించకపోవడంతో ఇక్కడ రిజర్వేషన్లపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా ఇందుగుల గ్రామ సర్పంచ్ పదవి ఎస్టీకి రిజర్వ్ కాగా, ఇక్కడ రెండంటే రెండే ఓట్లు ఎస్టీలకు ఉన్నాయి. ఈ పంచాయతీలో పదివార్డులుంటే ఇద్దరే ఓటర్లున్న ఎస్టీలకు నాలుగు వార్డులు కేటాయించిన అధికారులు, ఎస్సీ జనాభా ఉన్న గ్రామంలో ఒక్క వార్డు కూడా కేటాయించకపోవడం వెనక..

- మిగతా 8వ పేజీలో...



నేడు సద్దుల బతుకమ్మ

మహిళలకు ప్రీతిపాత్రమైన పండుగ

6

ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



ప్రజాదర్బార్‌లో అధికారులకు ఫోన్‌లో ఆదేశాలు ఇస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రజలు సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. వృద్ధులు, మహిళలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమోదయోగ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు.

రిజర్వేషన్లపై అపోహలు వద్దు

బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

మిర్యాలగూడ, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్లపై ప్రజల్లో అపోహలు అవసరం లేదని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి విలేకరుతో మాట్లాడారు. బీసీల రిజర్వేషన్లతో ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. రాజ్యాంగబద్ధంగా వారికి కల్పించిన రిజర్వేషన్లకు ఎలాంటి ఢోకా ఉండదని అన్నారు. క్యాబినెట్ సబ్‌కమిటీలో అన్ని అంశాలు చర్చించి, శాసనసభలో సభ్యులందరి అంగీకారంతోనే ఏకగ్రీవంగా 42శాతం రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతికి పంపామన్నారు. రిజర్వేషన్లు పెంచాల్సిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని చేయనివ్వడం లేదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలే రిజర్వేషన్లను ముందుకు సాగనీయడం లేదన్నారు. రిజర్వేషన్లపై కోర్టు తీర్పును గౌరవిస్తామన్నారు. ఎన్నికల ప్రక్రియ కొనసాగించవచ్చునని కోర్టు చెప్పిందని, అందరి సమక్షంలోనే అధికారులు స్థానిక ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తిచేశారన్నారు. మరో రెండు మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని భావిస్తున్నామన్నారు. పదేళ్లపాటు మునిసిపల్ మంత్రిగా పనిచేసిన కేటీఆర్‌కు మూసీపై ఎలాంటి అవగాహన లేదని అన్నారు. క్యాచ్‌మెంట్ ఏరియా వికారాబాద్ ప్రాంతంలో కురిసిన అధిక వర్షాలకు అనుగుణంగా ప్రతీ గంటకు పర్యవేక్షిస్తూ నీటిని విడుదల చేశామన్నారు. వరద పెరుగుతుండటంతో ప్రభుత్వం మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఇక్కడి ప్రజలను 12 పునరావాస ప్రాంతాలకు తరలించామన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న బురద రాజకీయాన్ని మానుకోవాలని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రజలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో కలిసి రావాలని హితవు పలికారు. అనంతరం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌ను తనిఖీ చేశారు. బస్టాండ్ భవన మరమ్మతుల పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య, తదితరులు ఉన్నారు.



మదర్ డెయిరీ ఎన్నికలపై అధిష్ఠానం నజర్

మదర్ డెయిరీలో అధికార కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల ఓటమిపై టీపీసీసీ అధిష్ఠానం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి రెండు డైరెక్టర్ స్థానాలకు, నకిరేకల్ నియోజకవర్గం నుంచి ఒక మహిళా డైరెక్టర్ స్థానానికి ఈ నెల 27న హయత్‌నగర్‌లోని మదర్ డెయి రీ ప్రధాన కార్యాలయంలో ఎన్నికలు జరిగాయి. తుంగతుర్తిలో రెండు డైరెక్ట ర్ స్థానాలకు ఐదుగురు, నకిరేకల్ ఒక డైరెక్టర్ స్థానానికి నలుగురు బరిలో నిలిచారు. మూడు డైరెక్టర్లకు పోటీ నిర్వహించగా, రెండు స్థానాల్లో బీఆర్ఎస్ బలపరిచిన, ఒక స్థానంలో కాంగ్రెస్ మద్దతు తెలిపిన అభ్యర్థులు గెలుపొందారు. ఈ అంశాన్ని అధికార పార్టీ వర్గాలు జీర్ణించుకోలేక పోతున్నాయి.

- (ఆంధ్రజ్యోతి,యాదాద్రి)

నల్లగొండ-రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం పాలకవర్గంలో మెజార్టీ డైరెక్టర్లు కాంగ్రెస్‌కు చెందిన వారు ఉన్నారు. అయినా ఈ స్థానాల్లో ఎలా ఓటమి చెందిందని పార్టీ శ్రేణుల్లో అంతర్మథనం మొదలైంది. ఆలేరు నియోజకవర్గంలోనే అత్యధిక ఓటర్లు ఉండగా, వీరంతా అధికార పార్టీని ఆదరించలేదా? అనే చర్చ మొదలైంది. మరోవైపు ఎన్నికలకు ఒక రోజు ముందుగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అధికార పార్టీకి చెందినవారు బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు ఓటమి చెందేలా ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మూడు స్థానాల్లో రెండు కాంగ్రెస్, ఒకటి బీఆర్ఎస్‌కు చెందిన వారు గెలుస్తారని అంచనా వేయగా, తలకిందులైంది. రెండు కీలక జనరల్ డైరెక్టర్ స్థానాల ను బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. అధికార పార్టీకి చెందిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి బీఆర్ఎస్‌తో అపవిత్రంగా పొత్తు పెట్టుకున్నారని ఎమ్మెల్యే సామేలు బహిరంగంగా ఆరోపించారు. ఈ అంశాన్ని టీపీసీసీ దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఊహించని విధంగా రెండు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందడటంతో అధికార పార్టీ నేతలు షాక్‌కు గురయ్యారు. ఎమ్మెల్యే సామేలు చేసిన ఆరోపణలపై అధిష్ఠానం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు సమాచారం. మరోవైపు కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆరోపణలు, ప్రత్యారోపణలతో బీఆర్ఎస్ అప్రమత్తమై రెండు స్థానాలపై దృష్టి కేంద్రీకరించి, కైవసం చేసుకుందనే ప్రచారం జరుగుతోంది.

స్థిరాస్తుల అమ్మకాలే శరణ్యమా?

మదర్ డెయిరీ ప్రతీ నెల నిర్వహణ, వడ్డీలకు సుమారు రూ.4కోట్ల నుంచి రూ.5కోట్ల ఖర్చు వస్తోంది. అందులో వడ్డీకి రూ.40లక్షలు చెల్లిస్తున్నారు. మదర్ డెయిరీ అప్పులు తీర్చేందుకు ప్రభుత్వం నుంచి ప్రత్యేక గ్రాంట్ మంజూరుకు పాలకవర్గం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. సంస్థను నష్టాల నుంచి గట్టెక్కించేందుకు స్థిరాస్తులు విక్రయానికే పాలకవర్గం మొగ్గుచూపుతోంది. 10మందితో నియమించిన కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల, మిర్యాలగూడ, తదితర ఆస్తులు విక్రయించడం ద్వారా సంస్థకు రూ.55కోట్ల మేర సమకూరే అవకాశం ఉందని ఆశాభావంతో ఉంది. దీంతో పాల బిల్లులు చెల్లించాలని సంస్థ చూస్తోంది.

పాల బిల్లుల చెల్లింపులో జాప్యమే కారణమా?

మదర్ డెయిరీ అప్పుల కారణంగా పాడి రైతులకు బిల్లుల చెల్లింపు కష్టతరంగా మారింది. ప్రతి 15 రోజులకోసారి బిల్లులు చెల్లించాల్సి ఉండగా నెలల తరబడి పాల బిల్లుల కోసం రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థి తి నెలకొంది. బిల్లులు సకాలంలో మంజూరు కాకపోవడంతో పాడి రైతులు పశు పోషణకు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. పాడి రైతులకు ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు ఏర్పాటైన నల్లగొండ-రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం(మదర్ డెయిరీ) అప్పుల ఊబిలో చిక్కుకుం ది. ప్రస్తుతం రూ.35కోట్లకు పైగా వివిధ బ్యాంకుల్లో అప్పులు ఉన్నాయి. నెలకు రూ.45లక్షల మేరకు వడ్డీ చెల్లించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రైతులకు సకాలంలో సంస్థ బిల్లులు చెల్లించలేకపోతోంది. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో నార్మూల్ పరిధిలో మొత్తం 294 పాల సంఘాలు ఉన్నాయి. పాలసంఘాల ద్వారా నిత్యం 50వేల నుంచి 60వేల లీటర్ల పాలు సేకరిస్తున్నారు. అయితే ఈ సీజన్‌లో మదర్ డెయిరీ గతంలో 1.20లక్షల లీటర్లు పాలు సేకరించేది. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో రైతులు సొసైటీకి పాలు పోయడంలేదు. పాడి రైతులకు నెలవారీగా బిల్లులు చెల్లించాలని పాల సంఘాల చైర్మన్లు పాలకవర్గానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటివరకు ఆరు బిల్లుల వరకు రైతులకు చెల్లించాల్సి ఉంది. మొత్తం రూ.22కోట్ల మేర బకాయి పడింది. ప్రస్తుతం పాలకవర్గం మదర్ డెయిరీని లాభాల బాట పట్టించి రైతులకు ఏ మేరకు ప్రయోజనం చేకూరుస్తుందనే అంశం చర్చనీయాంశమైంది. ప్రస్తుత పాలకవర్గం డెయిరీని జాతీయ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు(ఎన్‌డీడీబీ)కు అప్పగించేందుకు సన్నాహాలు చేస్తోంది.

హామీలను గాలికివదిలేసిన ప్రభుత్వం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి



కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీచేస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

తిప్పర్తి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): అధికారం కోసం కాంగ్రెస్ ఉచిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత పథకాలను గాలికి వదిలేసిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ బాకీ కార్డులను మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి ప్రజలకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపుతో నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు మరణశాసనం రాసినట్లే అవుతుందని అన్నారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ పార్టీకి సోయిలేదని ఎద్దేవా చేశారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెరిగితే ఇక్కడి పొలాలు బీళ్లుగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులందరితో కలిసి దీనిపై పోరాడుతామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి నిత్యం కమీషన్లు, పంపకాలు తప్పితే రైతాంగ సమస్యలపై అవగాహన లేదన్నారు.

నల్లగొండ జిల్లా నుంచి ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉన్నా ఆయనకు అవగాహన లేదని విమర్శించారు. మరో మంత్రి కోమటిరెడ్డికి హంగులు, ఆర్భాటాలు తప్ప ప్రజా సంక్షేమం ఏమాత్రం పట్టదన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రెండు, మూడు రోజుల్లో ఒక కార్యక్రమాన్ని చేపట్టి ఆల్మట్టి డ్యామ్ నిర్మాణ ఎత్తును అడ్డుకుంటామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన గురువు చంద్రబాబుకు గురుదక్షిణగా నీటి హక్కులను కట్టబెడుతున్నారని ఆరోపించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ తండు సైదులుగౌడ్, నాయకులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, వనపర్తి నాగేశ్వర్‌రావు, కందుల లక్ష్మయ్య, ఊట్కూరి సందీప్‌రెడ్డి, కొమ్ము గిరిమాదిగ, మైనం నాగేందర్, బుక్క నర్సింహ, గుండెబోయిన సైదులు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



సాయిసిద్దును పరామర్శిస్తున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

దామరచర్ల, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొత్తపేటతండాకు చెందిన సాయిసిద్దుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. యూరియా కోసం ధర్నా చేసిన విషయంలో పోలీసులు సాయిసిద్దును విచారణ పేరుతో స్టేషన్‌కు పిలిచి కొట్టారని కమిషన్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆదివారం సాయిసిద్దు ఇంటికి వెళ్లి కమిషన్ చైర్మన్ వెంకటయ్య పరామర్శించి మాట్లాడారు. పోలీసులు ప్రజలను రక్షించే విధంగా ఉండాలే తప్పా శిక్షించడమేంటని ప్రశ్నించారు. సీఎం సైతం ఫ్రెండ్లీ పోలీస్‌గా ఉండాలని సూచిస్తున్నారని, స్థానిక పోలీసులు, ఎస్‌ఐ మాత్రం అందుకు విరుద్ధంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించడం దారుణమన్నారు. ఈ విషయంపై సమగ్ర విచారణ నిర్వహించాలని సీఎంతో మాట్లాడుతానని తెలిపారు. అదేవిధంగా ఎస్సీశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో ఈ విషయంపై మాట్లాడానన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉన్నతాధికారులతో చర్చిస్తానని తెలిపారు. ఆయన వెంట ఎస్సీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాథోడ్ రాంబాబు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ, గిరిజన సంక్షేమ అధికారి ఛత్రునాయక్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, తహసీల్దార్ జవహర్‌లాల్ ఉన్నారు.

త్రిపుల్‌ఆర్ బాధితులతో కలిసి పోరాటం

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నర్సింహులు



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు

గట్టుప్పల, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): త్రిపుల్ ఆర్ బాధితుల పక్షాన తెలుగుదేశం పార్టీ నిలబడి పోరాటం చేస్తుందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. టీడీపీ బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని అన్నారు. త్రిబుల్‌ఆర్‌తో భూమి కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం సమానమైన భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేద రైతులను ఇబ్బంది పెట్టేందుకే అలైన్‌మెంట్ మార్చారని, ఇది సరికాదన్నారు. బాధిత రైతుల పక్షాన టీడీపీ పోరాటం చేస్తుందని అన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే హైదరాబాద్‌తోపాటు తెలంగాణ అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు. గతంలో ఎన్టీఆర్ నల్లగొండ గడ్డ నుంచి పోటీచేశారని, అదే పోరాట పటిమతో చంద్రబాబు నిర్ణయం మేరకు స్థానిక ఎన్నికల్లో పోటీ ఉంటుందన్నారు. టీడీపీ బలోపేతమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కుందారపు కృష్ణమాచారి, నియోజకవర్గ ఇన్‌చార్జి బడుగు లక్ష్మయ్య, గోసుకొండ వెంకటేశం, కొలను వేణుగోపాల్‌రెడ్డి, ఎండి.షరీఫ్, పార్టీ మండల అధ్యక్షులు గడ్డం కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి.పాషా, అంజయ్య, పార్వతమ్మ, శ్రీశైలం, మురళీధర్, జయేందర్, తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలి

పురావస్తుశాఖ సంచాలకుడు అర్జున్‌రావు



పానగల్ ఆలయాన్ని పరిశీలిస్తున్న పురావస్తుశాఖ సంచాలకుడు అర్జున్‌రావు

నల్లగొండ, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఆలయాల, శిల్ప సంపద చరిత్ర భక్తులకు, పర్యాటకులకు తెలిసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని పురావస్తుశాఖ సంచాలకుడు, రిటైర్డ్ ప్రొఫెసర్ అర్జునరావు అన్నారు. ఆదివారం పానగల్‌లోని పచ్చల, ఛాయా సోమేశ్వర ఆలయాలను, జిల్లా పురావస్తు ప్రదర్శనశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయ గోడలపై ఉన్న వైట్ వాష్‌ను వెంటనే రసాయనిక శుద్ధిచేసి శిల్ప సంపదను భక్తులు స్పష్టంగా చూసేలా చేయాలన్నారు. పర్యాటకులకు ఆలయాల చరిత్ర వివరించడానికి ఒక టూరిస్ట్ గైడ్‌ను నియమించాలని, పచ్చల, ఛాయా సోమేశ్వరస్వామి ఆలయాల సంరక్షణ పనులు చేపట్టాలన్నారు. పురావస్తు ప్రదర్శన శాఖ జిల్లాకే తలమానికమైందని, కొత్తగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. పురావస్తుశాఖ సిబ్బంది తయారు చేసిన అంచనాలను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సంచాలకుడు డాక్టర్ పి.నాగరాజు, ఎస్.నర్సింగ్‌నాయక్, ఎంజీయూ చరిత్రకారుడు డాక్టర్ కిషోర్, పాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదయ్య, ఎల్లయ్య, శ్రీనివాస్, పాల్గొన్నారు.

లంబాడీలకు అన్యాయం చేస్తే సహించం

మిర్యాలగూడ టౌన్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): లంబాడీలను అన్యాయం చేస్తే సహించబోమని మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ కమిటీ సభ్యుడు బానావత్ రవీందర్‌నాయక్ అన్నారు. ఆదివారం అమరవీరుల పార్కులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లంబాడీలను ఎస్టీల జాబితా నుంచి తొలగించాలని కోరుతూ మాజీ ఎంపీ బాపురావు, ఎమ్మెల్యే వెంకట్రావు కోర్టును ఆశ్రయించడం సరికాదన్నారు. సమావేశంలో నాయకులు రెడ్యానాయక్, నేత్యానాయక్, భాస్కర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సినీనటుడి ఆర్థికసాయం

మిర్యాలగూడ అర్బన్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు చెయ్యి కోల్పోయిన బాధితుడి కుటుంబానికి సినీనటుడు కృష్ణసాయి ఆర్థిక సాయం చేశారు. త్రిపురారం మండలం కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన నర్సింహ దినసరి కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. నర్సింహ వైద్యం కోసం గ్రామప్రజాప్రతినిధులు సహకరించారు. సినీనటుడు కృష్ణసాయి ఆదివారం డీఎస్పీ కార్యాలయంలో నర్సింహ కుటుంబానికి రూ.25వేల ఆర్థికసాయం అందజేశారు.

వైద్యశిబిరం ఏర్పాటు అభినందనీయం

● ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడరూరల్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలో పేదలకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని లావూడి తండా ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఉద్యోగ సంఘం నాయకులు లక్షల రూపాయలు ఖర్చు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేయడం, వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా గ్రామంలో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన ఆరుగురు విద్యార్థులను అభినందించి సన్మానించారు. కాగా వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘం అధ్యక్షుడు జగన్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కోట వరలక్ష్మి, బాలాజీ, నర్సింహ, క్రాంతికుమార్, మోహన్, భూపతి, హరి, శ్రీహరి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండలో సీసీ కెమెరాలతో నిఘా

పండుగకు వెళ్లేవారు ఇంట్లో విలువైన వస్తువులు ఉంచవద్దు : సీఐ



దేవరకొండలో పోలీసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

దేవరకొండ, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): దసరా పండగకు ఊరెళ్లేవారు ఇళ్లలో విలువైన వస్తువులు, నగదు ఉంచవద్దని సీఐ వెంకట్‌రెడ్డి కోరారు. దేవరకొండలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేవరకొండ పట్టణంలోని ప్రధాన వీధులు, ఖిల్లా పార్కుతో పాటు కాలనీలలో వందకు పైగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వ్యాపారులు వ్యాపార కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. త్వరలో పట్టణంలోని మరికొన్ని కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు.

మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అధ్యక్షుడిగా శ్రీనివాస్

● ఏకగ్రీవంగా కార్యవర్గం అధ్యక్ష ఎన్నిక
● ఉపాధ్యక్ష, కోశాధికారి పదవులకు పోటాపోటీ
● వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్



మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు, అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్

మిర్యాలగూడఅర్బన్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): పారిశ్రామికవాడగా ప్రఖ్యాతిపొందిన మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ప్రక్రియ ఏకగ్రీవంగా ముగిసింది. 2025-27 రెండేళ్ల పదవీకాలం కోసం ఆదివారం స్థానిక మిల్లర్స్ భవనంలో ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మిల్లర్స్ అసోసియేషన్‌లో 90మంది మిల్లర్లు సభ్యులు ఉండగా, 86 మంది ఎన్నికల్లో పాల్గొన్నారు. నూతన కార్యవర్గం ఎన్నికల నిర్వహణలో భాగంగా మధ్యాహ్నం వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగించారు. అసోసియేషన్ అధ్యక్ష పదవికి మిల్లర్లు తమ నామినేషన్లు దాఖలు చేయలేదు. దీంతో ప్రస్తుతం అధ్యక్షుడిగా కొనసాగుతున్న గౌరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ముగియడంతో వరుసగా మూడోసారి అధ్యక్ష పీఠాన్ని శ్రీనివాస్ కైవసం చేసుకున్నారు.

అయితే ఉపాధ్యక్ష, కోశాధికారి పదవుల కోసం మిల్లర్లు పోటీపడ్డారు. ఉపాధ్యక్ష పదవి కోసం. గోళ్ల రామ్‌శేఖర్, మాశెట్టి శ్రీనివాస్ మధ్య పోటీ ఏర్పడగా ఎన్నికలు నిర్వహించారు. రామ్‌శేఖర్‌కు 69 ఓట్లు లభించగా, మాశెట్టి శ్రీనివాస్‌కు 15 ఓట్లు దక్కాయి. దీంతో రామ్‌శేఖర్ తన సమీప ప్రత్యర్థిపై 54 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. అదేవిధంగా కోశాధికారి పదవికోసం గందె రాము, చిల్లంచర్ల శ్రీనివాస్ మధ్య తీవ్ర పోటీ కొనసాగింది. ఓట్ల లెక్కింపులో గందె రాము తన సమీప ప్రత్యర్థి చిల్లంచర్ల శ్రీనివాస్‌పై రెండు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శి-1గా బోగవల్లి వెంకటరమణచౌదరి (బాబీ), ప్రధాన కార్యదర్శి -2 పోలిశెట్టి ధనుంజయ్య ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసింది. కార్యవర్గ సభ్యులుగా గౌరు శంకర్, నీలా పాపారావు, పోతుగంటి కృష్ణ, మలిగిరెడ్డి మాధవరెడ్డి, రాయిని శ్రీనివాస్, కొమ్మన పట్టాభిరామ్, గుంటి గోపి, ఆతకూరి గురునాథం, గుర్రం వెంకటరత్నం, శ్రీరంగం నర్సయ్యలకు లక్కీ డ్రాలో పదవులు వరించాయి. ఎన్నికల నిర్వహణ కార్యక్రమంలో మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, రాష్ట్ర సహాయకార్యదర్శి రేపాల ముధుసూదన్, బండారు కుశలయ్య, గోళ్ల వేణు, గంటా సంతోష్‌రెడ్డి, పబ్బతి కరుణాకర్, గంధం శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొనగా, ఎన్నికల నిర్వహణాధికారిగా పందిరి రవీందర్ వ్యవహరించారు. అనంతరం నూతన కార్యవర్గ కమిటీ సభ్యులను మిల్లర్లు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు

● గాజులతో అష్టలక్ష్మీ రూపాలు
● చండీమాతగా దర్శమిచ్చిన అమ్మవారు



అమ్మవారిని గాజులతో తయారుచేసిన అష్టలక్ష్మలతో భక్తులు

మిర్యాలగూడ టౌన్, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలో దేవీశరన్నవరాత్రి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని రోజుకో అలంకరణలో భక్తి, ఉపవాసంతో పూజిస్తున్నారు. పట్టణంలోని సాయినగర్‌లోని కనకదుర్గ ఆలయంలో నిర్వహిస్తున్న పూజలకు పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీర్వాదం పొందుతున్నారు. ఎన్‌బీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్లబోతు సిద్దార్థ పూజలకు హాజరయ్యారు. ముత్తిరెడ్డికుంట, ఎన్నెస్పీ క్యాంపు, శాంతినగర్‌లలో శక్తి ఆరాధన పూజలు నిర్వహించారు. వాసవీకాలనీ కూర్చున్న గాంధీ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని అంబరాన్నంటుతున్నాయి. అమ్మవారిని బొమ్మల కొలువుతో పూజించిన కాలనీ మహిళలు, 108 ప్రసాదాలు సమర్పించారు. కార్యక్రమంలో చీదళ్ల సంధ్య, వనపర్తి సరిత, గంధం లీలారాణి, మాధవి, దీప్తి, పావని, రజిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● దేవరకొండ: దేవరకొండ పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి, మార్కండేయస్వామి, బొడ్రాయిబజార్, 2వ వార్డు కాలనీల్లో దుర్గాదేవి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

చింతపల్లి: దేవీ నవరాత్రులను పురస్కరించుకొని చింతపల్లి మండలంలోని పలు గ్రామాల్లో యువకులు దీక్ష తీసుకొని దుర్గామాత వద్ద పూజలు చేశారు. ప్రధానంగా చింతపల్లి మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత చండీమాతగా దర్శమిచ్చారు. భక్తులు దర్శించుకొని పూజలు చేశారు.

వేములపల్లి: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని మహాచండీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



దేవరకొండ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



దేవరకొండ మార్కండేయస్వామి దేవాలయంలో దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు



చింతపల్లి: సాయిరెడ్డిగూడెంలో దుర్గామాత వద్ద పూజలు చేస్తున్న భక్తులు



వేములపల్లి: చాముండేశ్వరి దేవిగా దర్శనమిస్తున్న దుర్గామాత

స్వదేశీ ఉత్పత్తులనే వినియోగించాలి



ఉత్సవంలో మాట్లాడుతున్న కాసం సత్యనారాయణ

మిర్యాలగూడటౌన్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): స్వదేశీ ఉత్పత్తులనే వినియోగించాలని ఆర్ఎస్ఎస్ నల్లగొండ విభాగ్ ప్రచారక్ కాసం సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డు విద్యానగర్‌లో ఆదివారం నిర్వహించిన విజయదశమి ఉత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ దేశభక్తిని పెంచుకోవాలని, సామాజిక పరివర్తన అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ శత సంవత్సర వేడుకలను దేశమంతా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘ ప్రముఖ్‌లు గూడూరు శ్రీనివాసరావు, చెరుపల్లి కరుణాకర్, లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ కేకే. జయరాజన్ తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో బతుకమ్మ సంబరాలు



అమెరికాలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

మిర్యాలగూడ టౌన్, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): అమెరికాలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. జార్జియా రాష్ట్రం, అట్లాంటలోని చటాడియా సర్కిల్ లోని గేటెడ్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన ఎన్నారైలు బతుకమ్మ ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. గౌరీదేవికి పూజలు చేసిన అనంతరం కోలాట ప్రదర్శన, దాండియా నృత్యాలతో అలరించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేసినట్లు ఆంధ్రజ్యోతికి తెలిపారు. కార్యక్రమంలో శింగిరికొండ రవళి, మన్విత, స్రవంతి, అనూష, మీరా, మౌనిక, అక్షర, విద్య, మాధురి, సురేఖ, కాత్యాయిని ఇషాన్వి, నక్షత్ర, అన్వి, ఇషాన్, రిషిక, మైత్రి, ఇషాన్వి, కల్పన, హారిక, వంశీకృష్ణ, సంపత్ పాల్గొన్నారు.

డిండిలో కేటీఆర్‌కు ఘనస్వాగతం

డిండి, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట లో ఆదివారం జరిగిన జనగర్జన సభకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు డిండిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్, నాయకులు రాజినేని వెంకటేశ్వరరావు, వడ్త్య రమేష్‌నాయక్, బీల్యానాయక్, కిషన్‌నాయక్, మాధవరం శ్రీనివాసరావు, గిరమోని శ్రీనివాస్, రాఘవచారి, గుర్రం సురేష్ ఉన్నారు. డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డికి బీఆర్ఎస్ కండువా కప్పి కేటీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న అప్పటి విద్యార్థులు

కొండమల్లేపల్లి, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ శారద విద్యాలయం పాఠశాల 23013-14 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని ఆదివారం కొండమల్లేపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులను సన్మానించారు. అనంతరం తమ పాఠశాల నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వై.మాధవరెడ్డి, ఉపాధ్యాయులు ఆనందరెడ్డి, సత్యనారాయణ, ఇమ్రాన్, ఆంజనేయులు, కవిత, రజిత, లక్ష్మి, పూర్వవిద్యార్థులు జగన్, హరీష్, సైదులు, రామాంజనేయులు, ప్రభు, ఆర్.నాగరాజు, ఏడుకొండలు, అనిత, మౌనిక, చందన, అనూష, గోవింద, తార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

యువత భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగించాలి



మిర్యాలగూడ: భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న గిరిజన సమాఖ్య నాయకులు

మిర్యాలగూడ, సెప్టెంబరు 28(ఆంధ్రజ్యోతి): యువత భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగించాలని గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ధీరావత్ లింగానాయక్ అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన భగత్‌సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ కార్యాలయంలో ఆదివారం భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లుతో కలిసి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ దాస్య శృంఖలాలను తెంచేందుకు అతిచిన్న వయస్సులోనే బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన భగత్‌సింగ్ గొప్ప దేశభక్తుడని అన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజల్లో కుల, మత బేధాలు లేకుండా స్వేచ్ఛ, సమానత్వానికి యువత ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. సీద్, ఐ ఎన్ఎస్ఏఎఫ్ జిల్లా నాయకులు సమీఖాద్రీ, శ్రీను, సైదులు, శ్రవణ్, వెంకటేశ్వర్లు, నాగరాజు, లలిత, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: చింతపల్లి మండల కేంద్రంలో భగత్‌సింగ్ జయంతిని ఏ ఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండ ల కేంద్రంలో ఏర్పాటు చేసిన భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వే సి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ సెక్రటరి షేక్. శంషుద్దీన్, కార్మిక నాయకులు ఎస్.వెంకటయ్య, వి.గిరి, ఎ.యాదయ్య, హరికృష్ణ, నరసింహ, వెంకటయ్య పాల్గొన్నారు.

దేవరకొండ: భగత్‌సింగ్‌ను నేటి యువత, విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమాల ఆంజనేయులు అన్నారు. దేవరకొండ సీపీఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. స్వాతంత్ర్య సంగ్రామంలో వీరోచితంగా పోరాడిన ఘనత భగత్‌సింగ్‌కే దక్కిందన్నారు. బ్రిటీష్ పాలకులపై ఉద్యమించిన ఘనత ఆయనకే దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పునూతల వెంకటయ్య, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మల్లేష్, శేఖర్‌రెడ్డి, కిరణ్, వెంకటయ్య పాల్గొన్నారు.

దేవరకొండలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భగత్‌సింగ్, గుర్రం జాషువా జయంతి వేడుకలను నిర్వహించారు. భగత్‌సింగ్, గుర్రం జాషువా చిత్రపటాలకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నేటి యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గుర్రం జాషువా రచనలు బడుగు, బలహీన వర్గాలకు, సమాజానికి ఉపయోగకరంగా నిలిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చొల్లేటి భాస్కరచారి, రంజాన్‌బేగ్, కోటేశ్వర్‌రావు, వీరయ్య, భాష, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ: గుర్రం జాషువా, భగత్‌సింగ్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నేతలు

వేములపల్లి: భగత్‌సింగ్ ఆశయాలను నేటి యువత సాధించాలని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో భగత్‌సింగ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో వడ్డెగాని సైదులు, పుట్టా రేణయ్య, రేఖా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్): స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ స్ఫూర్తితో సమస్యల పరిష్కారానికి విద్యార్థులు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అన్నారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా మండలంలోని కొంపెల్లి గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భగత్‌సింగ్ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారన్నారు. దేశ స్వాతంత్ర్యంలో ఉద్యమాలు చేసి చిన్న వయస్సులోనే ఉరికంబం ఎక్కిన గొప్పవీరుడు భగత్‌సింగ్ అని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, కార్తీక్, వర్షిత్, లింగాల మొగులయ్య, వంశీ, వెంకటేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



వేములపల్లి : భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



తిరుమలగిరి(సాగర్): కొంపెల్లిలో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్

సర్పంచ్ రిజర్వేషన్లలో చిత్రవిచిత్రాలు

(5వ పేజీ తరువాయి)

రాజకీయ ప్రమేయముందనే ఆరోపణలు వచ్చాయి. వీటిని తిరిగి పరిశీలించాలని కోరుతున్నారు. వార్డు సభ్యుల రిజర్వేషన్లకు పంచాయతీ యూనిట్‌గా రిజర్వేషన్లు ఖరారుచేయాల్సి ఉండగా, ఆ ప్రామాణికంగా రిజర్వేషన్లు ఖరారు చేస్తే ఎస్సీలకు ఖచ్చితంగా వార్డు స్థానాలు దక్కేవని ఈ కేటాయింపులపై ఆరోపణలు చేస్తున్నవారు వాదిస్తున్నారు. గజలాపురంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఈ పంచాయతీ సర్పంచ్ పదవిని ఎస్టీకి రిజర్వ్ చేయగా, ఒక్కరంటే ఒక్కరే ఉండగా, ఏకగ్రీవమయ్యే పరిస్థితి నెలకొంది. రెండు వార్డులు సైతం ఎస్టీలకు కేటాయించడంతో ఆ వార్డులకు పోటీచేసే వారే లేని పరిస్థితి ఉంది. ఈ పంచాయతీలోనూ ఎస్సీ జనాభా ఉన్నా, ఒక్క వార్డు కూడా కేటాయించపోవడం విమర్శలకు తావిస్తోంది.

ఒకటి, రెండు కుటుంబాలున్న వారికి లక్కీఛాన్స్

అసలు ఓటర్లే లేని రిజర్వేషన్లు కొన్ని పంచాయతీల్లో కేటాయిస్తే, మరికొన్ని పంచాయతీల్లో ఒకటి, రెండు ఓటర్లున్న వారు, ఒకటి, రెండు కుటుంబాలున్న వారికి పోటీ ఛాన్స్ దక్కడంతో వారికి సర్పంచ్ కిరీటం దక్కనుంది. దేవరకొండ మండలం వెంకటతండా పంచాయతీలో మూడు బీసీ కుటుంబాలు, దుబ్బతండాలో రెండు బీసీ కుటుంబాలు ఉన్నాయి. ఈ రెండు తండాలు బీసీలకు రిజర్వ్ అవడంతో ఆ కుటుంబాలకు సర్పంచ్ కిరీటం దక్కనుంది. చందంపేట మండలం గుంటిపల్లిలో ఒకే ఒక బీసీ కుటుంబం ఉండగా, ఈ పంచాయతీ సర్పంచ్ పదవి బీసీలకు రిజర్వ్ అయింది. అడవిదేవులపల్లి మండలం గోన్యతండ, జిలకర్రకుంట తండాలు బీసీలకు రిజర్వ్ కాగా, ఇక్కడ ఒక్కో బీసీ కుటుంబం మాత్రమే ఉంది. ముదిమాణిక్యం గ్రామపంచాయతీ ఎస్టీకి రిజర్వ్ కాగా, ఇక్కడ సైతం ఒక్క కుటుంబమే ఉండడంతో వారికి మాత్రమే పదవి దక్కనుంది. మిర్యాలగూడ మండలం జాలుబాయి తండాను బీసీలకు రిజర్వ్ చేయగా, ఇక్కడ నలుగురు ఓటర్లే బీసీలుగా ఉన్నారు. వారిలో ఒకరికి సర్పంచ్ అవకాశం దక్కనుంది.